# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 265 | హైదరాబాద్ | మంగళవారం 11 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


## ముగిసిన ఎంఎల్‌సీ నామినేషన్లు



- కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానానికి వెల్లువెత్తిన నామినేషన్లు
- నేడు నామినేషన్ల పరిశీలన
- పట్టభద్రుల స్థానానికే కాంగ్రెస్ పరిమితం
- మూడు స్థానాల్లో బరిలోకి దిగిన బిజెపి
- పోటీకి దూరంగా బిఆర్ఎస్

రాష్ట్రంలో రెండు ఉపాధ్యా యు, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు నా మినేషన్ల ఘట్టం ముగిసింది. మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నిక కు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటివరకు 100మంది అభ్యర్థులు 192సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు
# ఉచిత ఇసుక

- ఇసుకపై నిఘా హైడ్రాకు..
- హైదరాబాద్ పరిసరాల్లో అక్రమ రవాణా నియంత్రణ బాధ్యత అప్పగింత
- సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపాలి
- పేదలకు తక్కువ ధరకే అందించాలి
- ఇసుక రవాణాపై పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులు
- నేనే తనిఖీలు చేస్తా
- గనుల సమీక్షలో వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. రాష్ట్రంలో సేకరిస్తున్న ఇసుకలో 80 శాతం హైదరాబాద్‌లో వినియోగం అవుతున్న నేపథ్యంలో రాజధాని నగరం పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే కీలక బాధ్యతను ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలోని హైడ్రాకు అప్పగించారు. ఇప్పటికే హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకొనే బాధ్యతను హైడ్రా చేపట్టిన సంగతి తెలిసిందే. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తన నివాసంలో అధికారులతో సమీక్షించారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలు నిర్మించుకుంటున్న ఇళ్లకు ఉచిత ఇసుకను అందించడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

## రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



- దేవనారాయణ్ ఆలయ ప్రాణప్రతిష్ఠకు హాజరయ్యేందుకు వచ్చిన కాంగ్రెస్ నేత
- తెలంగాణ ఇన్‌చార్జిగా పరిశీలనలో పైలట్ పేరు

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్.. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఇక్కడి అబ్దుల్లాపూర్ మెట్‌లో భగవాన్ శ్రీ దేవనారాయణ్ ఆలయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన పైలట్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. పైలట్, రేవంత్‌రెడ్డి కొద్దిసేపు ఏకాంతంగా భేటీ అయ్యారు. అనంతరం ఆలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు పైలట్ వెళ్లారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి నియామకానికి ఛత్తీసగఢ్ మాజీ సీఎం భూపేశ్ భగేల్‌తోపాటు సచిన్ పైలట్ పేరునూ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎంతో పైలట్ భేటీ.. కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

## '14 కోట్ల మంది నష్టపోతున్నారు- తక్షణమే జనగణన చేపట్టాలి'

-జనగణన చేపట్టాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సోనియా గాంధీ


-రాజ్యసభ జీరో అవర్?లో తొలిసారి మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనేత



"2011 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవడం వల్ల 14కోట్ల మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారు. 140 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో 2013 సెప్టెంబరులో యూపీఏ హయాంలో జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తీసుకొచ్చాం. కొవిడ్ సంక్షోభ సమయంలో లక్షలాది పేద కుటుంబాలను ఆకలి నుంచి రక్షించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషించింది. ఇప్పటికీ 2011 జనాభా లెక్కల ఆధారంగానే లబ్ధిదారుల కోటాను నిర్ణయిస్తున్నారు." - సోనియా గాంధీ, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ

## 15 రంగాలు.. ఏటా 30 వేల ఉద్యోగాలు

- స్కిల్స్ యూనివర్సిటీ భారీ ప్రణాళిక
- సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలు
- త్వరలో రాష్ట్రానికి సింగపూర్ బృందం
- భాగస్వామ్యానికి పారిశ్రామికవేత్తల ఆసక్తి
- చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగావకాశమన్న మంత్రి శ్రీధర్‌బాబు
- స్కిల్స్ యూనివర్సిటీకి నిధులివ్వాలనే ప్రతిపాదనలేమీ లేవు: కేంద్రం



యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుడు అక్టోబరులో నాలుగు విభాగాల్లో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం.. తాత్కాలిక క్యాంప్‌సలోనే మరిన్ని కొత్త కోర్సులు అమలు చేసేందుకు సమాయత్తమవుతోంది. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో నాలుగు కోర్సుల్లో తరగతులు జరుగుతున్నాయి.

## ఢిల్లీ పీఠంపై మహిళా సీఎం



అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో కొత్త ముఖ్యమంత్రి ఎంపికకు పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన నుంచి తిరిగిరాగానే కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం ఉంటుంది. ఈ క్రమంలో సీఎం పదవిని ఎవరిని వరించనుందనే ఊహాగానాలు జోరందుకుంటున్నారు. మహిళా ముఖ్యమంత్రికి ఈసారి అవకాశం ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. కొత్తగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలలో నలుగురు మహిళా ఎమ్మెల్యేలు- నీలం పహల్వాన్, రేఖా గుప్తా, పూనం శర్మ, షికా రాయ్ ఉన్నారు.

## 3000 కోట్లు రాబట్టొచ్చు..



- జీఎస్టీ స్కాంపై ఉన్నతస్థాయి కమిటీ అంచనా
- పన్ను ఎగవేత, పెనాల్టీలు, ఐటీసీ క్లెయిమ్‌లు
- డీలర్ల నుంచి 3 రకాలుగా డబ్బు రాబట్టే చాన్స్
- ఇప్పటికే 76 కంపెనీలు, డీలర్లకు నోటీసులు
- ఏకంగా రూ.21 కోట్లు చెల్లించిన ఓ కంపెనీ

వస్తు సేవల పన్ను(జీఎస్టీ) కుంభకోణంలో అక్రమార్కుల నుంచి రూ.3,000 కోట్ల వరకు వసూలు చేయాలని ఉన్నతస్థాయి పర్యవేక్షణ కమిటీ ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిసింది. ఇప్పటికే ఓ కంపెనీ నుంచి రూ.21 కోట్లను వసూలు చేసినట్లు సమాచారం.

## కొడంగల్‌లో కురుక్షేత్రం



- కొడంగల్‌లో సంవత్సరం నుండి కురుక్షేత్ర యుద్ధం నడుస్తోంది
- అన్నదమ్ముల కోసం.. అదానీ కోసం పనిచేస్తున్న రేవంత్
- దమ్ముంటే సిఎం పదవికి రాజీనామా చెయ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్
- కోస్గి బిఆర్ఎస్ రైతు దీక్షలో ఘాటు వ్యాఖ్యలు
- లగచర్ల లడాయిలో పాల్గొన్న మహిళ కూతురికి భూమి అనే నామకరణం చేసిన కెటిఆర్
- కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే రూ.50 వేల మెజార్టీతో పట్నం నరేందర్ రెడ్డి గెలుస్తారని జోస్యం
- రాబోవు ఎన్నికల్లో వడ్డీతో సహా చెల్లించిస్తామని ధీమా

గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో దుర్యోధనుడి పరిపాలన కొనసాగుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఘాటుగా మండిపడ్డారు. నారాయణపేట జిల్లా, కోస్గీలో సోమవారం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్‌లో సంవత్సరం నుండి కురుక్షేత్ర యుద్ధం నడుస్తోందని అన్నరు. ఎన్నో ఆశలతో జనం ఓట్లు వేసి గెలిపించుకుంటే 14 నెలలుగా ఏనుముల అన్నదమ్ముల కోసం.. అదానీ కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ భూములను తొండలు గుడ్లు కూడా పెట్టని భూములు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని, అయితే, తాను వచ్చే దారిలో లగచర్ల పరిధి ప్రారంభం అని ఉంటే తాను కూడా వెళ్లి చూస్తే అక్కడ పచ్చని వరి పంటలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా రేవంత్ అబద్ధం చెబుతున్నారని మండిపడ్డారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు షురూ..

- మీ-సేవ కేంద్రాల వద్ద బారులు
- కుటుంబ సభ్యులందరి ఆధార్,
- ఇంటి విద్యుత్తు బిల్లు తప్పనిసరి
- ప్రతి దరఖాస్తుకు రూ.50 ఫీజు



రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ షురూ అయ్యింది. పౌరసరఫరాలశాఖ సూచనల ప్రకారం సోమవారం నుంచి మీసేవ పోర్టల్‌లో కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డుల దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. రెండు రోజుల క్రితం రేషన్ కార్డులలో పేర్ల నమోదు, కొత్త కార్డుల దరఖాస్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది.

## ఇందిరమ్మ ఇళ్లకు

# ఉచిత ఇసుక

అక్రమ రవాణాను అరికట్టి, పేదలు, సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇసుక రవాణా పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారులను నియమించాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని ఖనిజాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన కంచె వేయాలని, రాకపోకలు నిర్దిష్ట గేట్ల ద్వారా జరిగేట్లు చూడాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా చేసే లారీలన్నీ ముందే ప్రభుత్వం దగ్గర నమోదయ్యేలా చూడాలని చెప్పారు. ఇసుక రీచ్‌లను అధికారులు తనిఖీ చేయాలని, ఇసుక మాఫియా మీద ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఇసుకను బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాంతాల వారీగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా ఓ వ్యవస్థ ఉండాలన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా వ్యవస్థలు సిద్ధం చేయాలని చెప్పారు. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. ఇసుకను రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సీఎం చెప్పారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో సీఎం పలు మార్పులను సూచించారు. మధ్యాహ్నం నుంచి కాకుండా కార్యాలయ వేళల్లో మాత్రమే బుకింగ్ చేసుకునేలా వేళలను మార్చాలన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. ఇసుక అమ్మకాలు పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా జరగాలని, ఇందుకోసం శాశ్వత ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇసుక రవాణాకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు.

# 3000 కోట్లు రాబట్టొచ్చు..

రకరకాలుగా జరిగిన అక్రమాలన్నింటినీ కమిటీ తవ్వి తీసి, అవకతవకలకు పాల్పడిన కంపెనీలు, డీలర్లకు నోటీసులు జారీ చేసిందని అత్యంత విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎలాంటి వస్తువులు విక్రయించక పోయినా విక్రయించినట్లు కొంత మంది డీలర్లు దొంగ 'ట్యాక్స్ ఇన్వాయిస'లను సృష్టించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్(ఐటీసీ)ను కొల్లగొట్టినట్లు ఏడాది కిందట రాష్ట్ర వాణిజ్య పన్నుల కమిషనరేట్ గుర్తించింది. మరో కేసులో ఎలక్ట్రిక్ బైక్‌లను తయారు చేయకపోయినా తయారు చేసినట్లు, బైక్‌లను అమ్మకపోయినా అమ్మినట్లు తప్పుడు రిటర్నులు దాఖలు చేసి, ముడి సరుకుపై ఎక్కువ మొత్తంలో ఐటీసీని క్లెయిమ్ చేసి, ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడిచారు. ఇలా జీఎసటీలో జరిగిన రకరకాల మోసాలకు సంబంధించి రూ.1,400 కోట్లకు పైగా కుంభకోణం చోటు చేసుకున్నట్లు అప్పట్లో ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పైగా, ఈ కేసుతో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌కు, మరో ఇద్దరు వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు సంబంధం ఉన్నట్లు గుర్తించారు. కేసు గాఢతను పరిశీలించిన ప్రభుత్వం... దీనిని మొదట సిటీ క్రైమ్ స్టేషన్(సీసీఎస)కు అప్పగించింది. అనంతర కాలంలో సీఐడీకి బదిలీ చేసింది. పన్నుల ఎగవేత, తక్కువ పన్ను చెల్లింపు, దొంగ ఇన్వాయిసలతో ఐటీసీని కొల్లగొట్టడం వంటి అక్రమాలను తేల్చడానికి అప్పటి వాణిజ్య పన్నుల రాష్ట్ర కమిషనర్, ప్రస్తుత పురపాలక శాఖ డైరెక్టర్ టీకే శ్రీదేవి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వేసింది. కమిటీలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్లు దీపారెడ్డి, ఏడుకొండలు, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీజీఐఐసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తిలను సభ్యులుగా నియమించింది.

**ఇలా అక్రమాలు**

సాధారణంగా ఒక రాష్ట్రంలోని డీలర్లు, మరో రాష్ట్రంలోని డీలర్లకు విక్రయించే వస్తువులపై 'ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్(ఐజీఎసటీ)'ను కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వానికి, వస్తువులను కొనుగోలు చేసిన రాష్ట్రానికి చెరో 50 శాతం మేర సొమ్ము వెళుతుంది. తెలంగాణలో కొంత మంది డీలర్లు... ఇతర రాష్ట్రాల వారికి వస్తువులను విక్రయించినట్లు దొంగ ట్యాక్స్ ఇన్వాయిసలను సృష్టించారు. ప్రధానంగా 18 శాతం ట్యాక్స్ ఉన్న ఇనుము, ఇత్తడి, రాగి స్క్రాప్ వంటి వాటిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసినట్లు లెక్కలు సమర్పించారు. భౌతికంగా ఈ వస్తు రవాణా జరగకపోయినా జరిగినట్లు చూపి, ఇన్వాయిసలను ఇతర రాష్ట్రాల డీలర్లకు పంపించారు. ఈ ఇన్వాయిసలను ఆధారంగా చేసుకుని ఇతర రాష్ట్రాల డీలర్లు 18 శాతం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎసటీ కౌన్సిల్ నుంచి క్లెయిమ్ చేశారు. ఈ సొమ్మును ఇతర రాష్ట్రాల డీలర్లతో పాటు వస్తువులను సరఫరా చేసిన తెలంగాణ డీలర్లు పంచుకున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అప్పట్లో గుర్తించారు. ఎలక్ట్రిక్ బైక్‌ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి, బైక్‌లను తయారు చేసినట్లు ముడిపదార్థాలపై కొంత మంది ఆటోమొబైల్ డీలర్లు ఎక్కువ మొత్తంలో ఐటీసీని క్లెయిమ్ చేసుకున్నారని తేలింది.

బైక్‌ల అమ్మకాలపై ఉన్న 5 శాతం జీఎసటీని ప్రభుత్వానికి జమ చేస్తూ... ముడి పదార్థాలపై ఉన్న 12, 18 శాతాల జీఎసటీని ఐటీసీ రూపంలో క్లెయిమ్ చేసుకున్నారని గుర్తించారు. ఇలా పన్ను వ్యత్యాసాలను ఆధారంగా చేసుకుని, ఐటీసీ మోసాలకు పాల్పడ్డారు. ఇలాంటి రకరకాల పన్ను మోసాలకు సంబంధించి దాదాపు రూ.1,400 కోట్లకు పైగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు అప్పట్లో అంచనా వేశారు. అయితే సోమేశ్ కుమార్ హయాంలోనే ఐజీఎసటీ, స్టేట్ జీఎసటీ(ఎసజీఎసటీ), సెంట్రల్ జీఎసటీ(సీజీఎసటీ)లకు సంబంధించి పన్ను ఎగవేతలు, బకాయిలు వంటి వాటిని గుర్తించడానికి వాణిజ్య పన్నుల శాఖ ఐఐటీ–హైదరాబాద్‌తో ఒక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయించింది. అయినప్పటికీ రూ.1,400 కోట్ల కుంభకోణం జరిగింది. ఎందుకు కనిపెట్టలేక పోయారని అంతర్గత ఆడిటింగ్ బృందం తవ్వగా ఐజీఎసటీ ఎగవేతలు, ఐటీసీ క్లెయిమ్‌లను గుర్తించే స్క్రూటినీ మాడ్యూల్‌ను సాఫ్ట్‌వేర్ డేటా బేస్‌లో కనిపించకుండా మాస్క్ చేసి పెట్టినట్లుగా తేలింది. సోమేశ్ కుమార్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న 'స్పెషల్ ఇనీషియేటివ్స్' వాట్సాప్ గ్రూపు ద్వారా ఇచ్చిన సందేశాలను అప్పటి వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, ఐఐటీ–హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు అనుసరించి, ఐజీఎసటీ మాడ్యూల్ పని చేయకుండా చేశారన్న ఆరోపణలు వెలువడ్డాయి. దాంతో ఈ నలుగురితో పాటు సాఫ్ట్‌వేర్‌కు సాంకేతిక సహకారం అదించిన ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం కాశీ విశ్వేశ్వరరావు, శివరాంప్రసాద్‌లను ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖకు పంపించింది.

**రూ.3000 కోట్ల వరకు అంచనా**

సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేయడం, తర్వాత సీఐడీకి బదిలీ కావడం వంటి సంఘటనల నేపథ్యంలో టీకే శ్రీదేవి చైర్‌పర్సన్‌గా ఉన్న ఉన్నతస్థాయి పర్యవేక్షణ కమిటీ పన్ను ఎగవేతలు, ఐటీసీ క్లెయిమ్‌లకు సంబంధించి విచారణ చేపట్టింది. ఎవరెవరు ఎంత మొత్తంలో పన్నును ఎగవేశారు, దానికి ఫెనాల్టీతో కలిపి ఎంత మొత్తమవుతుందన్న వివరాలు సేకరించింది. దొంగ ఇన్వాయిసలతో ఐటీసీని క్లెయిమ్ చేసిన కంపెనీలు, డీలర్లను కూడా గుర్తించింది. వీరందరి నుంచి ఐటీసీ, ఎగవేసిన పన్ను, ఫెనాల్టీలన్నింటినీ వసూలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.3000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది. ఇప్పటికే ఈ అక్రమాలకు సంబంధించిన 76 కంపెనీలు, డీలర్లకు కమిటీ నోటీసులు పంపించిందని సమాచారం. వెంటనే సొమ్మును చెల్లించాలని సూచించినట్లు తెలిసింది. ఈ సమాచారాన్ని సీఐడీకి కూడా అందించినట్లు సమాచారం.

# '14 కోట్ల మంది నష్టపోతున్నారు- తక్షణమే జనగణన చేపట్టాలి'

వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ డిమాండ్ చేశారు. జనగణన జరగకపోవడం వల్ల దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాజ్యసభలో జీరో అవర్?లో సోనియా గాంధీ తొలిసారి మాట్లాడారు.

**దేశ చరిత్రలో ఇదే తొలిసారి : సోనియా గాంధీ**

స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటిసారి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనగణన నాలుగేళ్లు ఆలస్యం అయ్యిందని సోనియా గాంధీ తెలిపారు. "2021కల్లా జనగణన చేపట్టాల్సి ఉంది. కానీ ఇప్పటికీ జనగణన ఎప్పుడు జరుగుతుందో స్పష్టత లేదు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఈ ఏడాది కూడా జనగణన జరగదని అర్థమవుతోంది. జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది అర్హతగల భారతీయులు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద వారికి లభించాల్సిన ప్రయోజనాలను కోల్పోతున్నారు. జనగణనను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. అర్హులైన వారందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రయోజనాలు అందేలా చూడాలి. ఆహార భద్రత ఒక ప్రత్యేక హక్కు కాదు. ఇది ప్రాథమిక హక్కు" అని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు.

జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని 2013లో యూపీఏ సర్కార్ తీసుకొచ్చింది. ఈ చట్టం కింద గ్రామీణ ప్రాంత ప్రజలకు 75 శాతం, పట్టణ ప్రజలకు 50 శాతం వరకు సబ్సిడీతో ఆహార ధాన్యాలను అందించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం లబ్దిదారులను దాదాపు 81.35 కోట్లుగా అంచనా వేసింది. ప్రస్తుతం ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తోంది.

# ఢిల్లీ పీఠంపై మహిళా సీఎం

నజఫ్‌గఢ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా నీలం పహల్వాన్ ఎన్నిక కాగా, షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన రేఖా గుప్తా గతంలో ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. వాజీపూర్ నుంచి పూనమ్ శర్మ గెలుపొందగా, షికారాయ్ ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్‌ను ఓడించారు.

**కుల సమీకరణలు..**

కాగా, సీఎం ఎంపికల కుల సమీకరణలను కూడా బీజేపీ పరిగణనలోకి తీసుకుంటున్నట్టు కూడా ప్రచారం జరుగుతోంది. ఎస్సీ వర్గానికి చెందిన వారికి సీఎంగా అవకాశం ఇచ్చే వీలుందని అంటున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు ఉన్నారు. మాంగోల్‌పురి నుంచి ఎన్నికైన రాజ్ కుమార్ చౌహాన్, త్రిలోక్‌పురి నుంచి గెలిచిన రవికాంత్ ఉజ్జయిన్, బవానా నుంచి నెగ్గిన రవీందర్ ఇంద్రజ్ సింగ్, మాదిపూర్ నుంచి గెలుపొందిన కైలాష్ గాంగ్వాల్ వీరిలో ఉన్నారు.

**ఫ్రంట్ రన్నర్ పర్వేష్ వర్మ**

కొత్త సీఎంగా బీజేపీ అధిష్టానం పలువురు పేర్లు పరిశీలిస్తోందని ప్రచారం జరుగుతున్నా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా ప్రచారం సాగించి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ప్రముఖంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ మంచి వక్తగానే కాకుండా, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించడంలో కూడా ముందున్నారు.

## 15 రంగాలు..

# ఏటా 30 వేల ఉద్యోగాలు

విద్యార్థుల నుంచి పెద్దఎత్తున డిమాండ్ రావడంతోపాటు విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం అయ్యేందుకు అనేక పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. దీంతో త్వరలో హెచ్‌ఐసీసీలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)లోని తాత్కాలిక క్యాంప్‌సలోనూ తరగతులు ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది 10వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని, వర్సిటీకి ముచ్చర్లలో 150ఎకరాల్లో పూర్తిస్థాయి క్యాంపస్ అందుబాటులోకొస్తే ఏడాదికి 30వేల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**సింగపూర్ ఐటీఈ సహకారం**

స్కిల్స్ యూనివర్సిటీతో పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు దేశాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేసింది. గత నెలలో సీఎం, రేవంత్, మంత్రి శ్రీదర్‌బాబు, ఉన్నతాధికారులతో కూడిన బృందం సింగపూర్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)ను సందర్శించిన విషయం తెలిసిందే. స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలన్న సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తిపై అక్కడి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. సింగపూర్‌లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఈ పాఠ్యాంశాలు రూపొందించి నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా అక్కడ కోర్సు పూర్తవగానే అభ్యర్థులకు ఉద్యోగాలు వస్తున్నాయి. ఇదే తరహా ప్రణాళికను స్కిల్స్ యూనివర్సిటీలో అమలు చేయనున్నారు. త్వరలో సింగపూర్ ఐటీఈ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి విశ్వావిద్యాలయం లో బోధన చేసేవారికి శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం 3 నెలల సర్టిఫికేట్ కోర్సులతోపాటు రెండేళ్ల డిప్లొమా/డిగ్రీ కోర్సుల సిలబస్ రూపకల్పన జరుగుతోంది. ప్రస్తుతం స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మా, లైఫ్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, ఈ–కామర్స్ విభాగాల్లో స్వల్పకాలిక కోర్సులు అందిస్తున్నారు. ఆస్పత్రుల రంగంలో అపోలో హాస్పిటల్స్, ఏఐజీ హాస్పిటల్స్, లైఫ్ సైన్సెసలో డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, ఈ–కామర్స్‌లో నవత ట్రాన్స్‌పోర్ట్ లాంటి దిగ్గజ పారిశ్రామిక సం స్థలు ఇప్పటికే వర్సిటీతో భాగస్వామ్యమయ్యాయి. ఇదే తరహాలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న 15 రం గాలను ప్రభుత్వం గుర్తించింది. వీటికి సంబంధించిన పాఠ్యాంశాల రూపకల్పన జరుగుతోంది. ప్రతి విభాగానికి డీన్‌తోపాటు భాగస్వామ్యానికి ఆసక్తిగా ఉన్న పారిశ్రామికసంస్థల ప్రతినిధులు, ఆర్థిక సహకారం అందించే దాతలతో స్కూల్ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.

**ప్రతిపాదనలేమీ లేవు**

తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీకి నిధులివ్వాలనే ప్రతిపాదనేమీ కేంద్రం వద్ద లేదని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని ప్రోత్సహించి, ఉపాధి అవకాశాల కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వర్సిటీకి కేంద్రం నిధులు సమకూరుస్తుందా? దీనికి సంబంధించి కేంద్రం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా? అని చామల ప్రశ్నించగా.. తమ వద్ద ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్లు

కాగా, మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ –కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 18, వరంగల్ –ఖమ్మం –నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సికి 38 నామినేషన్లు సోమవారం దాఖలయ్యాయి. ఈ మూడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 3న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. సోమవారం ముగిసింది. అయితే సోమవారం చివరి రోజు కావడంతో మూడు స్థానాలకు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం(ఫిబ్రవరి 11) నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ వరకు గడువు ఉంది. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

నామినేషన్లు వేసిన పార్టీలు, ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థులు

రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానాలకు రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాల తరపున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికే పరిమితం కాగా, బిజెపి మూడు స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. అయితే బిఆర్‌ఎస్ మాత్రం ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. కరీంనగర్ మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి అభ్యర్థిగా.. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఊటుకూరి నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరపున సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అలాగే బిజెపి పార్టీ మూడు ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి అభ్యర్థిగా నరోత్తమ్ రెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థిగా మల్క కొమరయ్య, కరీంనగర్, నిజామాబాద్,

ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా అంజిరెడ్డి బిజెపి అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే ప్రధాన ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థులందరూ నామినేషన్లు వేశారు. వరంగల్ –ఖమ్మం–నల్లగొండ నియోజకవర్గానికి పింగిలి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్ –మెదక్ –నిజామాబాద్ –ఆదిలాబాద్ నియోజకవర్గానికి వంగ మహేందర్ రెడ్డిని పిఆర్‌టియుటిఎస్ తరపున నామినేషన్ దాఖలు చేయగా, అలాగే జాక్టో తరపున వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్, టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలు వరంగల్ –ఖమ్మం –నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, మెదక్ –నిజామాబాద్– ఆదిలాబాద్ –కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై అశోక్ కుమార్ నామినేషన్లు వేశారు.

**పోటీకి బిఆర్ఎస్ దూరం**

మూడు ఎంఎల్‌సి ఎన్నికలకు బిఆర్‌ఎస్ పార్టీ పోటీకి దూరంగా ఉంది. గ్రాడ్యుయేట్, టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల్లో సాధారణంగా రాజకీయ పార్టీలు పోటీ చేయబోవని, ఉద్యమ సమయంలో తెలంగాణ వాదం ఎజెండాగా పార్టీ అధినేత కెసిఆర్ ఎంఎల్‌సి ఎన్నికలను ఉపయోగించుకున్నారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పలు ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంటుందని, వాటి కంటే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలో బిఆర్‌ఎస్ తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని పలువురు అభ్యర్థులు అధిష్టానాన్ని కోరినప్పటికీ పార్టీ అధిష్టానం సుముఖత వ్యక్తం చేయలేదు.

# కొడంగల్‌లో కురుక్షేత్రం

మొన్న కోస్గిలో సభ మీటింగ్ పెట్టి రైతులకు టకీ %% టకీమని పైసలు పడతాయని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఎవరికీ రాలేదన్నారు. లగచర్ల గ్రామ భూములను అల్లుడు ఫార్మా కంపెనీ కోసం గుంజుకోవాలని చూస్తున్నారని అన్నారు. 14 నెలలుగా ఎన్నో అరాచకాలు చేస్తున్నారని, కొడంగల్ రైతుల కోసం తాను సంవత్సమైనా జైల్లో ఉంటానని, తమ ప్రాంత రైతులను జైల్లో పెట్టారని, వాళ్లను విడిపించాలని మాజీ ఎంఎల్‌ఎ పట్నం నరేందర్ రెడ్డి తనతో చెప్పారని అన్నారు. 9 నెలలు గర్భవతిగా ఉన్న జ్యోతి తమతో పాటు ఢిల్లీకి వచ్చిందన్నారు. అక్కడికి వచ్చి రైతులంతా హ్యూమన్‌రైట్స్ ముందు తమ బాధను వినిపించుకున్నారని అన్నారు. తాను వస్తుంటే టెంట్ కింద ఆనాడు గర్భిణిగా ఉన్న జ్యోతి బిడ్డకు జన్మనిచ్చిందని, తన బిడ్డకు పేరు పెట్టు అనడంతో వాళ్ల ఇంటి పేరుతో కలిపి 'భూమి' అనే పేరు పెట్టానని అన్నారు.

భూ పోరాటంలో బిడ్డకు పేరు పెట్టడం తనకు చాలా సంతోషంగా అనిపించిందన్నారు. తొందర్లోనే రేవంత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి అచ్చంపేటకు పంపుతామన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని సవాల్ చేశారు. తాము ఎవరం కూడా ప్రచారానికి రామని, పట్నం నరేందర్ రెడ్డికి 50 వేల ఓట్ల మెజార్టీ తగ్గితే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానిని అన్నారు. ఇక్కడికి వస్తుంటే నాయీబ్రాహ్మణ, రజక సోదరులు వచ్చి తనను కలిసి మొరపెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నపుడు తమకు ఉచిత కరెంటు ఇస్తుండేనని, ఇప్పుడు మళ్లీ బిల్లులు ఇస్తున్నారని తెలిపారని అన్నారు. 'రేవంత్ రెడ్డి ..నీకు చిత్తశుద్ధి ఉంటే కల్వకుర్తిలోని భూములలో ఫార్మా కంపెనీ పెట్టు' అని సవాల్ చేశారు. 'అల్లుడి కోసం%%అదానీ కోసం భూములు తీసుకుంటాం అంటే నీ అయ్య జాగీరు కాదు రేవంత్ రెడ్డి..బరాబర్ అడుగుతాం..కదుగుతాం' అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎంఎల్‌ఎ పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, హుజూరాబాద్ ఎంఎల్‌ఎ పాడి కౌశిత్ రెడ్డి, ఎంఎల్‌సి నవీన్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు రాజేందర్ రెడ్డి, రాంమోహన్ రెడి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఆనంద్, ఆంజయ్య, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, రామకృష్ణ, సలీం, వెంకట్ నర్సిములతో పాటు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు షురూ..

అయితే శనివారం ప్రజలు మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లగా వెబ్‌సైట్ పనిచేయలేదు. ఈ సేవలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని మీసేవ నిర్వహకులు చెప్పడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో నూతన రేషన్ కార్డులు, పేర్లు నమోదు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం సోమవారం ప్రకటన విడుదల చేసింది. దీంతో తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇప్పటికే ప్రజాపాలన, గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ కేంద్రాల్లో ఇచ్చే దరఖాస్తు ఫారాన్ని పూర్తిగా పూరించి స్కాన్ చేయాల్సి ఉంటుంది. అలాగే కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులతోపాటు ప్రస్తుతం నివాసముంటున్న విద్యుత్తు బిల్లు కూడా స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే రేషన్ కార్డు ఉండి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలనుకుంటే వారి ఆధార్ కార్డులను స్కాన్ చేయిస్తే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. రేషన్ కార్డు దరఖాస్తు కోసం రూ.50 మాత్రమే స్వీకరించాలని మీసేవలను పర్యవేక్షించే ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. మీసేవ కేంద్రాలు అదనంగా వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరింది.

**హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లోనే..**

అన్ని మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం లేదు. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, వనస్థలిపురం, హయత్‌నగర్, కూకట్‌పల్లి, సంజీవరెడ్డినగర్, అమీర్‌పేట ప్రాంతాల్లో దరఖాస్తులు తీసుకుంటుండగా.. సరూర్‌నగర్, చిక్కడపల్లి, రాంనగర్ ప్రాంతాల్లోని మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించడం లేదు. అలాగే కొన్ని మీసేవ కేంద్రాల్లో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. ఆన్‌లైన్‌లో డబ్బులు కట్ అవుతున్నాయి కానీ దరఖాస్తులు స్వీకరణ పూర్తికావడం లేదు. దీంతో ప్రజలు గంటల తరబడి మీసేవ కేంద్రాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితులున్నాయి. మంగళవారం నుంచి మీసేవ కేంద్రాలకు దరఖాస్తుదారుల తాకిడి మరింత పెరిగే అవకాశముంది.

# అడ్డగోలుగా అక్రమ ఫామ్ హౌస్

- మల్లారెడ్డి గూడ లో పూర్తిస్థాయి అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్.
- నాలా పన్ను చెల్లించకుండా దర్జాగా ప్లాట్లలో నిర్మాణాలు .
- లేఅవుట్‌లలో యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘన.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆగని రియల్టర్ల దందా.




చేవెళ్ల,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ల్యాండ్ కన్స్ట్రక్షన్ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా నిర్మాణాలు సాగుతున్నాయి.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు,వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందకుండానే భారీ లేఅవుట్‌లు వేసి, ప్లాట్లను విక్రయిస్తున్నారు. చేవెళ్ల,శంకర్పల్లి,షాబాద్, నవపేట్,మొయినాబాద్ మండలాల్లో ఇటీవల కాలంలో పంచాయతీ అనుమతుల పేరుతో లేఅవుట్‌లు వేశారు. నిబంధల ప్రకారం తొలుత వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చాలి.33 అడుగుల వెడల్పుతో బీటీ రోడ్లు, మురుగు నీటిపారుదలకు కాలువల నిర్మాణాలు చేపట్టాలి.లేఅవుట్‌లో విద్యుత్ స్తంభాలు వేసి, తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలి. లేఅవుట్‌లో పది శాతం భూమిని సామాజిక అవసరాలకు విడిచిపెట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో లేఅవుట్‌లకు ముందుగా పంచాయతీలో తీర్మానం చేసిన తరువాత సాంకేతిక పరిశీలన పూర్తయిన తరువాత అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.అదే మండల రెవెన్యూ అధికారులతో కూడా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొందాలి.కానీ రియల్టర్లు ఇవేమీ పట్టించుకోవడం లేదు.స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారుల అండతో హెచ్ ఎం డి ఎ అప్రూవల్ లేకుండానే వెంచర్లు వేస్తున్నారు. మల్లారెడ్డి గూడెం సర్వే నంబరు 582,583 లో సుమారు 13 ఎకరాలు వుంది. ఇందులో 10గుంటల నుంచి 20 గుంటలుగా ప్లాటింగ్ చేసి 2019 సంవత్సరంలో లో హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా అక్రమ లే-అవుట్ వేశారు.వెంచర్ లోని ప్లాట్లకు హెచ్ ఎం డి ఎ అనుమతులకు దరఖాస్తు పెట్టుకున్నారని,కానీ ఎటువంటి అనుమతులు రాలేదు అయిన వెంచర్లో ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు.ఈ అక్రమ నిర్మాణాలపై మండల టౌన్ ప్లానింగ్ అధికారి,గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా, గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేవని,గతంలో నిర్మాణాలను ఆపాలని గ్రామపంచాయతీ నుండి నోటీసులు ఇవ్వడం జరిగిందని గ్రామ కార్యదర్శి తెలిపారు.కాని దీనికి ఇంతవరకు హెచ్ ఎం డి ఎ ఫైనల్ అనుమతులు రాలేదు. కాని లేఔట్ లో స్విమ్మింగ్ పూల్,ఫాంహౌస్ పనులు పూర్తి చేస్తున్నారు.దీనిపై మల్లారెడ్డిగూడ గ్రామ పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన కనీసం అటువైపు కన్నెత్తి చూడలేదు. కళ్ళముందు పనులు జరుగుతుంటే నోటీసు ఇచ్చిన కూడా పనులు జరుగుతున్నాయిఅని ఆరోపలను అక్రమ లేఅవుట్‌లు వేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికారులు ఏ విధంగా కొమ్ము కాస్తున్నారో ఇది ఒక ఉదాహరణ అని స్థానికుల నుండి పలు విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారులు,జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ లేఔట్ లో ఉన్న బోరుమోటర్ కు, విద్యుత్ అనుమతులు లేకుండా,విద్యుత్ మీటర్ కి అనుమతులు లేకుండా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ నేరుగా త్రీ పేస్ లైన్ నుండి వైర్లు తగిలించి రోడ్డు పనులకు, అక్కడి లేఔట్ పనులకు అక్రమంగా విద్యుత్తు వాడుతున్నారు.ఈ విషయాన్నీ చేవెళ్ల విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు.కార్యదర్శి నుండి మండల టౌన్ ప్లానింగ్ అధికారులవరకు ముడుపులు తీసుకొని ఎటువంటి అక్రమ నిర్మాణానికైనా సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ లేఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయకుండా చర్యలు తీసుకోవాలి,కాని అవేవి పట్టకుండా యతేచ్చగా కొన్ని అక్రమ లేఔట్ లలోని ప్లాట్లకు రిజిస్ట్రేషన్ లు రెవెన్యూ అధికారులు చేస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాలకు చేవెళ్ల విద్యుత్ శాఖ అధికారులు ఒక అడుగు ముందుకేసి దగ్గరుండి విద్యుత్ కనెక్షన్లు ఇస్తూ రియాల్టర్లకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఈ అక్రమ లేఔట్లకు దగ్గరుండి విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్న వైనం.ఈ లేఔట్లలోని అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనం నిర్మాణాలకు చేవెళ్ల విద్యుత్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా విలేజ్ లైన్ నుండి నేరుగా కనెక్షన్లు ఇస్తున్నారు. దీనివల్ల ఆ గ్రామంలో ఇళ్లల్లో బల్బులు ఫీజులు ఎగిరి పోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ పై,మండల టౌన్ ప్లానింగ్ అధికారులపై ఇన్ని ఆరోపనలు వస్తున్న అవేమీ వినపడనట్టుగా వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు ఇప్పటికైనా రెవెన్యూ,చివర్ల మండల టౌన్ ప్లానింగ్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ అక్రమ నిర్మాణలకు మడుగులోత్తుతూ ,ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, అవినీతికి పాల్పడుతున్న, అవినీతి అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి కఠినంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మొయినాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన దరెడ్డి వెంకట్ రెడ్డి

-కేటిఆర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత



మొయినాబాద్,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం):

మొయినాబాద్ మండల పరిధిలోని కేతిరెడ్డి పల్లి గ్రామానికీ చెందిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ ద రెడ్డి వెంకటరెడ్డి బిఆర్ఎస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కేటీఆర్ కొడంగల్ రైతు ధర్నాకు వెళ్ళే దారిలో మొయినాబాద్,హిమాయత్ నగర్లో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.దరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతు మండల ప్రజల తరుపున నేను ఎల్లవేళల ప్రతి ఒక్క కార్యకర్తకు తోడుగా ఉంటూ పార్టీ బలోపేతానికి న వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐటీ శాఖ మంత్రి కేటిఆర్,మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి,రాష్ట నాయకులు కొంపల్లి అనంత రెడ్డి,మాజీ ఎంపిపి ముదిగొండ శ్రీహరీ యాదవ్,తిరుపతి రెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించిన త్రిపుర గవర్నర్



నిజామాబాద్, ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ఆర్మూర్ నియోజకవర్గం లో సోమవారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పర్యటించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బిజెపి నాయకులు వారికి ఘన స్వాగతం పలుకారు.మొదటగా గుత్ప అపురూప ఆలయం లో వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో వున్న లాలన వృద్ధ ఆశ్రమం లో గడ్డం పైపుల రాజారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.లాలాన ఆశ్రమానికి పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు రావడం జరిగిందని అలాగే ఈరోజు వచ్చి మిమ్మల్ని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం పుణ్యక్షేత్రమైనటువంటి ఆర్మూర్ నవసిద్ధుల గుట్టను దర్శించుకున్నారు.ఆ శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ భారతదేశం టెంపుల్ టూరిజం ప్రసిద్ధిగాంచింది. ఇంకా దేవాలయాలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి,జిల్లా మాజీ అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి, బిజెపి నాయకులు విజయభారతి,అందాపూర్ రాజేష్,సుంకరి రంగన్న,పాలెం రాజు,సంతోష్,సూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కై కదం తొక్కిన నిరుపేదలు





నంద్యాల జిల్లా,ఫిబ్రవరి 10, (ప్రజాక్షేత్రం):

నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంను సిపిఐ నాయకులు ముట్టడించారు స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు.. భూకబ్జా దారుల చేతిల్లో ఉన్న భూములను పంచాలని సిపిఐ నాయకులు తెలిపారు.సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ జూపాడుబంగ్లా గ్రామంలో ఉన్న జగనన్న కాలనీ సమీపంలో చాబోలు, 80బన్నూర్, సిద్దేశ్వరం గ్రామాల దళిత,గిరిజనులకు ప్రతి కుటుంబానికి 3 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ లేని పక్షం లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి వందల మంది నిరు పేదలు ర్యాలీ గా వెళ్లి తహసీల్దార్ ,ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ముట్టడి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురామమూర్తి జిల్లా నాయకులు ఎం .రమేష్ బాబులు పాల్గొని ప్రసంగించారు.. స్పందించిన తహసిల్దార్ మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి స్పందించి పై స్థాయి అధికారులకు ఇప్పటికే తెలియపరిచారాని ,ఇప్పటికే జిల్లా కలెక్టర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కి ఈ విషయం తెలిపానని అన్నారు.త్వరలో జుపాడు బంగ్లా లో మీకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కలెక్టర్ తో మాట్లాడి న్యాయం చేస్తానని వారు లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.జిల్లా దివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ మీ సమస్యను డివిఎంసి మీటింగ్ లో కలెక్టర్ గారికి వివరించానన్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ మండల నాయకులు నరసింహ,శ్రీరాములు, నాగన్న,వెంకటరమణ చాబోలు నాయకులు వెంకట రమణ,నాగన్న,80బన్నూర్ గిరిజన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ,సిద్ధేశ్వర గ్రామ నాయకులు మధు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.

-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



పెద్దేముల్,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఆర్బిఓల్ సీఈవో శ్రీనివాసరెడ్డి.. ముఖ్య అతిథులుగా హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఈ వేడుకల్లో పాల్గొని శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి.. కేక్ కటింగ్ నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు కేకు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

-ఖిల్లా గణపురం మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం ఖిల్లా గణపురం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సూరాయిపల్లిలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఉప్పరపల్లి నుంచి మంగంపల్లి వరకు రూ.2.53 కోట్లు వ్యయంతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. సోలిపురం గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు డ్రైనేజీలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. రుక్కనపల్లిలో ఐదు లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి, ఆగారంలో ఐదు లక్షలతో డ్రైనేజీ నిర్మాణం,కమాలుద్దీన్ పురంలో రూ.30 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు, వెంకటం పల్లి లో 20 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీ లకు శంకుస్థాపనలు చేశారు. మండల కేంద్రంలో రూ.30 లక్షల 50 వేల వ్యయంతో డ్రైనేజీలు సిసి రోడ్లకు శంకుస్థాపనలతో పాటు రూ.2.50 లక్షల తో క్రీడా ప్రాంగణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై ప్రత్యేక చొరవ తీసుకుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి,సాయి చరణ్ రెడ్డి,మురళీధర్ రెడ్డి, వెంకట్రావు,వాకిటి ఆదిత్య, నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ కి భారీగా తరలి వెళ్లిన శ్రేణులు

-ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి నుంచి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ఏలూరులో సోమవారం నామినేషన్ వేస్తున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నియోజకవర్గ కూటమి శ్రేణులతో 50 కార్లలో ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు. కూటమి శ్రేణులతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే, సత్యప్రభ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనితీరు పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. యువత భవిష్యత్తు కోసం, ఉపాధి అవకాశాలు కోసం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు



గట్టుపల్,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ప్రజా సమస్యలపై సమరసిల పోరాటాలు నిర్వహించాలని సిపిఎం నల్గొండ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం పిలుపునిచ్చారు.ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల సభ్యత్వ కార్యక్రమం గట్టుప్పల మండల కేంద్రంలో, వ్యవసాయ కూలీలు,చేనేత కార్మికులు,గీత కార్మికులు వివిధ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై వాళ్ల జీవన స్థితిగతులపై సర్వే చేస్తూ ప్రభుత్వ అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శిలు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ,కర్నాటి వెంకటేశం,సిఐటియు నాయకులు కక్కునూరి నగేష్, పసుపుల చెన్నయ్య,బొబ్బల చంద్రయ్య,చేనేత నాయకులు కర్నాటి యాదయ్య,రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి,డివైఎఫ్ఐ నాయకులు పసుపుల ఏడుకొండ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ప్రారంభమైన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



నాంపల్లి,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

నాంపల్లి మండల కేంద్రంలో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఈ నెల 14 వరకు జరగనున్నాయని నాంపల్లి మాజీ సర్పంచ్ కుంభం విజయ-కృష్ణారెడ్డి తెలిపారు. ఈ రోజు 8 గంటలకు స్వామి కళ్యాణోత్సవం,11న రుక్మిణి కళ్యాణం కథ,12న ప్రదోష పూజలు,తీర్థ ప్రసాద వినియోగం,13న స్వామివారి రథోత్సవం అనంతరం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర ముగుస్తుందని తెలిపారు.

## స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమాలపై విచారణ జరపండి

**-భూకబ్జాలు,జలదోపిడీతో దౌర్జన్యం.**
**-కంపెనీకి సహకరిస్తున్న ఇరిగేషన్,రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి.**
**-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.**



వనపర్తి,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం):

స్నేహ చికెన్ పరిశ్రమ జలదోపిడీ,భూ ఆక్రమణలపై విచారణ జరిపి కంపెనీపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా,కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి గ్రామంలోని శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ అక్రమంగా నీటిని తీసుకెళ్తుందని, అనధికారికంగా పెద్ద ఎత్తున నీటిని తోడుకోవడం వల్ల తాగునీరు,సాగునీటి అవసరాల కోసం రిజర్వాయర్‌పై ఆధారపడిన స్థానిక రైతులు నష్టపోతున్నారన్నారు. నీటిపారుదల శాఖ నిబంధనల ప్రకారం,రిజర్వాయర్ నీటి పారిశ్రామిక వినియోగం తాగు మరియు వ్యవసాయ అవసరాలకు ద్వితీయంగా ఉండాలని,అయినప్పటికీ కంపెనీ అవసరమైన అనుమతులు లేకుండా ప్రతిరోజూ 10 లక్షల లీటర్లకు పైగా నీటిని వెలికితీస్తూనే ఉందన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ప్రభుత్వ భూమిని పారిశ్రామిక విస్తరణ కోసం ఆక్రమించిందని, రెవెన్యూ రికార్డుల ప్రకారం, ఈ భూమిని ప్రైవేట్ పరిశ్రమల అవసరాలకు కేటాయించలేదని, అయినప్పటికీ సరైన అనుమతి లేకుండా కంపెనీ ఆక్రమించుకుని వినియోగిస్తోందన్నారు. వ్యవసాయం మరియు సమాజ ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వాణిజ్య ప్రయోజనాల కోసం చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు మరియు స్థానిక నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కంపెనీ పారిశ్రామిక వ్యర్థాలు మరియు కాలుష్య కారకాలను సరైన శుద్ధి చేయకుండా విడుదల చేస్తోందని,తద్వారా గాలి,నేల మరియు నీరు కలుషితం అవుతోందన్నారు. కంపెనీ కార్యకలాపాల వల్ల దుర్వాసన,శ్వాసకోశ సమస్యలు,సమీపంలోని నీటి వనరులు కలుషితమవుతున్నాయని, స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి స్నేహ చికెన్ పరిశ్రమ అవసరమైన పర్యావరణ అనుమతులు మరియు కాలుష్య నియంత్రణ చర్యలను పొందిందా లేదా అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. రెవెన్యూ చట్టాలు,నీటి వనరుల నిర్వహణ చట్టాలు మరియు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్,దేవర శివ, అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు,దుప్పల్లి మహిందర్, సంద శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం బంగారం షాపులో రూ 30 లక్షలు విలువగల వస్తువులు చోరీ

ఏలేశ్వరం,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):



ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు, బాలాజీ చౌక్ సమీపంలో సిద్ధనాద్ జ్యువెలర్స్ లో ఆదివారం రాత్రి షాపుకు వెనుక వైపు ఉన్న 9 అంగుళాల గోడను,దొంగలు కటింగ్ మిషన్ తో కట్ చేసి లోపలకు చొరబడి చోరీచేశారు. వివరాల్లోకి వెళితే ఏలేశ్వరం పట్టణంలో మహారాష్ట్రకు చెందిన జి శివాజీ అనే వ్యక్తి గత 22 సంవత్సరాలుగా నివాసం ఉంటూ బంగారం వెండి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే ఆయన ఈ షాప్ ని గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన,ఈ ప్రాంతానికి వచ్చి షాపును ఏర్పాటు చేసుకుని వ్యాపారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శివాజీ నిర్వహిస్తున్న సిద్ధ నాథ్ జువెలరీ షాప్ సోమవారం ఉదయం యధావిధిగా ఉదయం 9:30 గంటలకు షాపు తెరిచి చూడగా ఆ షాపుకు వెనుక బాగా నా దొంగలు కన్నం వేసి షాపులో ఉన్న లాకర్లను తెరిచే ప్రయత్నం చేశారు. అయితే ఆ లాకర్లో చిన్న లాకర్ ఓపెన్ దానిలో ఉన్న 30 కేజీల వెండి సుమారు 25 లక్షల రూపాయలు విలువ ఉంటాయని,అలాగె 60 గ్రాముల బంగారు నగలు సుమారు రూ. 5 లక్షలు విలువ ఉంటాయని అవి చోరీకి గురికాగా,పెద్ద లాకరు ఓపెన్ చేయడం వారికి సాధ్యం కాలేదు అన్నారు. షాపులో ఏర్పాటుచేసిన అరల్లో ఉన్న సుమారు 20 వెండి గ్లాసులు,మరో కంచం తో పాటు లక్ష రూపాయలు విలువ ఉంటాయుని,ఆవేదన చెందుతూ వెల్లడించారు. షాపులో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయంగా,వాటికి సంబంధించిన హార్ట్ డిస్క్ ను దొంగలించారని,షాప్ యజమాని శివాజీ వెల్లడించారు. తాను ఉదయం షాపు తెరిచి పూజ చేసుకునేందుకు వెళ్ళగా ఈ దొంగతనం జరిగినట్లు గుర్తించానని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాను ఫిర్యాదు చేసిన వెంటనే ప్రత్తిపాడు సిఐ పి సూర్య అప్పారావు, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు సంఘటన స్థలాన్ని చేరుకుని చోరీ జరిగిన విషయాలను షాపు యజమాని అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అలాగే డాగ్స్ స్క్వాడ్ని రప్పించి,సంఘటన స్థలానికి తీసుకుని వెళ్లి పరిశీలింప చేయగా షాప్ కి వెనుకన ఉన్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువ వరకు వెళ్లి నీరు ఉండడం వల్ల అక్కడి నుండి వెనుతిరిగినట్లు పోలీసులు తెలిపారు.

## పర్వేదలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహణ



శంకర్ పల్లి,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద జడ్.పి.హెచ్.ఎస్ లో సోమవారం 2007-08 సంవత్సరం బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఉపాధ్యాయులు అనిల్ కుమార్,గోపాల్, మోహన్ రావు లు మాట్లాడుతూ...జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పుంగనూరు ఆవును అందజేసిన భక్తుడు భానూరి కృష్ణ




శంకర్ పల్లి,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డుకు చెందిన శివ భక్తుడు భానూరి కృష్ణ స్వామి వారికి ,ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన ఆలయానికి పుంగనూరు ఆవును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి,స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం భక్తులకు భానూరి కృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్,చైర్మన్ గోపాల్ రెడ్డి,కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన మొయినాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు




మొయినాబాద్,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం) :

మండలంలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ కి మొయినాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి రాష్ట నాయకులు మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు కొంపల్లి అనంత రెడ్డి,దరెడ్డి వేంకట్ రెడ్డి, దేశమల్ల ఆంజనేయులు, సిద్దెంతి నర్సింహ గౌడ్,ముదిగొండ శ్రీహరి యాదవ్,రాజు,సదువు రాంచందర్ ముదిరాజ్, శాబాద్ శ్యామ్ కుమార్, కుమ్మరి రాము మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగ రాజన్ ను పరామర్శించిన మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్



మొయినాబాద్,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం) :

మండలంలోని చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పైన దాడికి పాల్పడిన దండగులను వెంటనే శిక్షించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ....మీకు ఎలాంటి ఆపద వచ్చినా మా బిఆర్ఎస్ పార్టీ అండ ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఏ ఒక్క నాయకుడు కూడా తన వద్దకు వచ్చి ధైర్యం చెప్పలేదని కేటీఆర్ తో రంగరాజన్ అన్నారు. అనంతరం రంగరాజన్ కేటీఆర్ కు ధన్యవాదాలు చెబుతూ స్వామివారి ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేసి దీవించారు.

## బీసీల నెత్తిపై కాంగ్రెస్ కత్తి

**-బోగస్ సర్వేతో పోయింది కాంగ్రెస్ పరువే**
**-బీసీలకు అండగా గులాబీ జెండా**
**-మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

మాక్లూర్,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం):



బీసీల నెత్తిపై కాంగ్రెస్ కత్తి వేలాడుతోందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని నిలువునా ముంచిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కులగణన పేరుతో ఇటీవల నిర్వహించిన బోగస్ సర్వేతో పోయింది కాంగ్రెస్ పరువేనని ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఎద్దేవా చేశారు. ఏరు దాటిన తరువాత తెప్ప తగలబెట్టడం కాంగ్రెస్ నైజమని,బడుగులను ఏమార్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు వారి గొంతు కోసిందని ఆయన మండిపడ్డారు.'కాంగ్రెస్ నిర్వహించిన కులగణన సర్వే బోగస్. రాజకీయ స్వార్థం, కుయుక్తులు లేకుండా రీసర్వే చేస్తేనే బీసీల జనాభా ఎంత అన్న విషయంలో ఖచ్చితమైన గణాంకాలు వెలుగు చూస్తాయి. బీసీల ఓట్ల కోసం వారిని ఏమార్చేందుకు పచ్చి అబద్దాలతో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వెన్నుపోటు పొడిచింది. బీసీల జనాభాను ఐదున్నర శాతం తక్కువగా చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆత్మగౌరవం పైనే దెబ్బ కొట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల హామీని రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని తెలిపారు.

## ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

**- నాణ్యమైన విద్యను అందించే బాధ్యత మాది.**
**- విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులు కల్పిస్తాం.. కళాశాల అధ్యాపకుల వెల్లడి.**



పెద్దేముల్,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు 10వ తరగతి విద్యార్థులకు సూచించారు. సోమవారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను వార సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రైవేటు కళాశాలలకు వెళ్లి డబ్బు,సమయం అన్ని వృధా అవుతాయి తప్ప,విద్యార్థులు సబ్జెక్టు పైన పట్టు సాధించలేరని వారు తెలిపారు. ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి అన్ని రకాల సమయాన్ని కోల్పోవద్దని వారు సూచించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కళాశాలను ఏర్పాటు చేశారని విద్యార్థులకు తెలిపారు. కాబట్టి పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలలో అన్ని రకాల గ్రూపులు.. ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, సిఇసి తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం కలవని అన్నారు. ప్రతి విద్యార్థి రానున్న పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి, మన ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని విద్యార్థులకు సూచించారు. మా కళాశాలలో విద్యార్థులకు కావలసిన క్రీడ మైదానం, సరైన మరుగుదొడ్లు,తరగతి గదులు,ఫర్నిచర్,ప్రతి సంవత్సరం కళాశాలలో క్రీడా పోటీలు కూడా నిర్వహిస్తామని అభివర్ణించారు. ముఖ్యంగా పేద విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం స్కాలర్షిప్ కూడా మన కాలేజీ నుండి విద్యార్థులకు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం సునీత, అధ్యాపకులు.. మక్బూల్, అన్వర్,మాధవరెడ్డి,శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర డైరీని సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి(ఎన్ఎజె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,విశాఖ అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ సందర్భంగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టుల సంఘం నాయకులు గంట్ల శ్రీనుబాబు,పి.నారాయణలు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర కార్యవర్గం పూర్తిస్థాయి సమాచారంతో డైరీని ప్రచురించడం జరిగిందన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లకు మరోసారి పూర్తిస్థాయిలో తెలియజేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు సంబంధించిన కమిటీల్లో సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, అలాగే ప్రమాద బీమా పాలసీని పునరుద్ధరించాలని,తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరిగానే పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని కోరనున్నట్లు వీరు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామకృష్ణ,పిల్లా నగేష్ బాబు,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవి శర్మ,జాయింట్ సెక్రటర్‌లు రవిశంకర్,రాజశేఖర్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కె.మధన్,సభ్యులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్లపై ప్యాచ్ వర్క్ మరమ్మతులు

వనపర్తి,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం):



వనపర్తి నియోజకవర్గంలో ప్రధాన రోడ్లపై గుంతలు పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేశారని పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమందడి రోడ్డును రూ. 11 లక్షల వ్యయంతో ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయగా, ప్రస్తుతం జంగమయ్యపల్లి నుంచి కర్నే తండా వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు రూ. 10 లక్షలు,పోలికపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తూడుకుర్తి క్రాస్ రోడ్డు వరకు ఐదు లక్షల వ్యయంతో ఆరు కిలోమీటర్ల ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్యాచ్ వర్క్ ల పనులతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులకు రోడ్డు ప్రయాణం సులువుగా అయ్యింది. ప్యాచ్ వర్క్ పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధ్వానంగా మారిన ఛాగాపురం-ఇటిక్యాల రోడ్డు



ఇటిక్యాల,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం): ఇటిక్యాల - చాగపురం రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారయ్యింది. ఇటిక్యాల మండల కేంద్రం కావడంతో చాగాపురం,శాబాద్,శనగపల్లి, బట్లదిన్నె గ్రామాలకు సంబంధించిన ప్రజలు నిత్యం అవసరాల నిమిత్తం మండల కేంద్రంకు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాయకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి కనీసం ప్యాచ్ వర్క్స్ అయిన చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యమకారుల హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు : సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే తిరుగుబాటు తప్పదని టి యు ,జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. క్రిస్టఫర్ సోమవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనేక పోరాటాల తోటి,త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ,గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందుకు,ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పడంతో, ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలోనికి రావడానికి ఉద్యమకారుల కృషి ఎనలేనిదని,ఈ విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచినప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని,జూన్ 2 వరకు ఉద్యమకారుల హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదని ప్రభుత్వాన్ని క్రిస్టఫర్ తెలిపారు.

# ఘనంగా కుంభం విద్యాసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వలిగొండ,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ రామాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రోజున హైదరాబాదులోని ఆయన నివాసము లో మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావి వేణుగోపాల్ రెడ్డి,కొంపెల్లి మహేష్ గౌడ్,మారగోని విష్ణు గౌడ్,చరణ్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఈజీసీ రుణాల పేరుతో మోసం.. అరెస్టు




(ప్రజాక్షే[illegible] జగిత్యాల న్యూస్!!
ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాం కింద సబ్సిడీ రుణాలు ఇప్పిస్తానని జగిత్యాల జిల్లాలో వేణు వర్మ అనే యువకుడు పలువురి నుంచి రూ. లక్షల్లో వసూలు చేశాడు. మంచిర్యాల జిల్లా హాజీపూర్కు చెందిన వేణు వర్మను బాధితులు %జీ+టూ% పట్టణంలోని తీన్ ఖని ప్రాంతంలో పట్టుకుని జగిత్యాల టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విలువైన ప్రాణాలు కాపాడేది అంబులెన్స్.

**-అంబులెన్స్ అనేది ఒక సంజీవని**
**-అనేక ప్రాణాలు కాపాడటంలో అంబులెన్స్ తోడ్పాటు ఎంతో ప్రాముఖ్యమైనది.**
**-ఉచిత అంబులెన్స్ సేవలు కల్పించడం చాలా సంతోషం.. సుమిత్ర రాథోడ్ సేవలు అమోఘం.**
**-ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**




పెద్దేముల్,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం): మనుషుల విలువైన ప్రాణాలను కాపాడేది అంబులెన్స్ దానిని మనమందరం జాగ్రత్తగా కాపాడుకోవాలని తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి వారి సౌజన్యంతో,సుమిత్ర రాథోడ్ ఆధ్వర్యంలో ఉచిత నూతన అంబులెన్స్ ను స్థానిక నాయకులతో కలిసి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సమయంలో ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషమని,ఇంత గొప్ప మహత్కార్యానికి శ్రీకారం చుట్టిన సుమిత్ర రాథోడ్ ను అభినందిస్తూ... వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబులెన్స్ అనేది ఒక సంజీవని లాంటిది,సంజీవని ఉంటే మనిషి ఏ విధంగా అయితే బ్రతుకుతాడో.. అంబులెన్స్ సౌకర్యం ఉంటే, అత్యవసర సమయంలో మనిషిని కాపాడే ఒక సంజీవని లాంటిదని పేర్కొన్నారు. అంబులెన్స్ లేకపోవడం వలన అనేక సందర్భాల్లో మనిషి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చాలా చూశాము. అలాంటి అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ వాహనాన్ని జాగ్రత్తగా శ్రద్ధగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంటుందని సూచించారు. ఇది ఏ ఒక్కరికి సంబంధించినది కాదు ఇది మన అందరిదీ దీని సేవలు మండల ప్రజలు అందరూ వాడుకోవాలని వెల్లడించారు.

**ప్రతి ఒక్కరిలో పట్టుదల ఉండాలి.. ఎమ్మెల్యే.**


ప్రతి ఒక్కరు జీవితంలో ఏదైనా సాధించాలి అనే పట్టుదల ఉండాలని,దీనికి స్ఫూర్తిగా సుమిత్ర రాథోడ్ అని ప్రశంసించారు. తనను సంప్రదించిన 10 నుండి 20 మంది నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి కల్పించింది అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ.. సుమిత్ర రాథోడ్ లాంటి గొప్ప సేవా గుణం ప్రతి ఒక్కరిలో రావాలని ఆయన సూచించారు. జన్మనిచ్చిన గ్రామానికి మండలానికి తన వంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని గుర్తు చేశారు.

**సాధించాలనే సంకల్పం ప్రతి ఒక్కరిలో ఉండాలి.. సుమిత్ర రాథోడ్.**

మనసుంటే మార్గం ఉంటుంది. మనం ఏదైన చేయాలి అనే బలమైన సంకల్పం మనలో ఉంటే, తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చు అని ఉచిత అంబులెన్స్ ప్రదాత సుమిత్ర రాథోడ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. ఇప్పటికే తనను సంప్రదించిన 20 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా 30 పడకల వేసులు బాటను కల్పించేందుకు త్వరలోనే కార్యచరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న పురాతన ఆస్పత్రి భవనాన్ని తక్షణమే డిస్మెంటల్ చేయాలని కాంట్రాక్టర్ శోభారాణి కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుచ్చిబాబు,సుమిత్ర రాథోడ్, టిపిసిసి కార్యదర్శి దారాసింగ్, కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్. నారాయణరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభ రాణి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు,తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తట్టెపల్లి ఏఎంసీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి,కోళ్ల పెంటప్ప, నక్క రాజరత్నం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆనందచారి,మాజీ సర్పంచ్ ఎర్ర బాలప,మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ,మాజీ ఎంపీటీసీ విద్యాసాగర్,మాజీ మండల అధ్యక్షుడు డివై చిన్న నరసింహులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుజ్జమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు తామరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉచిత వస్త్ర దాన పంపిణీ

**- విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



అల్లూరి జిల్లా, హుకుంపేట,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం): అల్లూరి జిల్లా హుకుంపేట మండలం స్థానిక కొంతిలి గ్రామం నివాసి నేడు పెదబయిలు గిరిజన సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినటువంటి తామరి నాగేశ్వరరావు స్థానిక గడికించుమండ గ్రామంలో నేడు పలువురు గిరిజనులకు వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమం పురస్కరించి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యూటోరియల్స్ అసోసియన్ సింగ్ నగర్ డివిజన్ సామాజిక సేవా కార్యక్రమం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈ మహోన్నతమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలుపుతూ ముందుగా ఆ సంస్థ చైర్మన్ నా స్నేహితుడు అయినటువంటి కనకదుర్గ కు జీవితాంతం రుణపడి ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టేందుకు గల ముఖ్య కారణం ఈ సంస్థ చైర్మన్ అయినటువంటి కనకదుర్గ గతంలో మన్యంలో పర్యటించినప్పుడు ఇక్కడ దయానయస్థితిలో ఉన్న గిరిజనులను చూసి ఆయన చలించి వీళ్లకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలనే తపన తాపత్రయంతో ఆయన మంచి మనసుతో పునరాలోచించి ఆయన ఈ సేవా కార్యక్రమంకు పునాది వేశారని ఆ సంస్థ ద్వారా నేడు కేవలం హుకుంపేట మండల పరిధిలోని సుమారు 2000 మందికి వస్త్ర దానం చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కొక్కరికి నాలుగు రకాల వస్త్రాలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఈ సేవా కార్యక్రమం నా చేతులు మీదుగా నాతోటి గిరిజన సోదరీ సోదరీమణులకు అందజేయడం చాలా ఆనందకరంగా ఉందని ఒక గిరిజనుడుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సంస్థ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశామని తెలిపారు.

# శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ అవార్డు అందుకున్న తుమ్మ స్రవంతి



(ప్రజాక్షేత్రం): హైదరాబాద్ ఇంచార్జి దుర్గ భవాని
చిలకలూరిపేట లోని మెడికల్, డ్రగ్గిస్ట్, భవనం లో జయ జయ సాయి ట్రస్ట్ అధ్వర్యంలో శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ పురస్కారాల ప్రధానోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని అధ్యాత్మిక సేవ, అన్నదాన కార్యక్రమాల ను నిర్వహిస్తున్న ట్రస్టు నిర్వాహకుడు పూసపాటి బాలాజీ ని అభినందించారు. హైదరాబాదు మల్కాజిగిరి వాసి తుమ్మ స్రవంతి స్వర్ణ నంది అవార్డు గ్రహీత ప్రో మేకప్ కళాకారిణి కి ఉచిత మేకప్ క్లాసెస్ చెప్పినందుకు గానూ ఆమె ను శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ అవార్డు తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకుడు దినేష్ రెడ్డి, తెదేపా నాయకులు నెల్లూరి సదాశివరావు, జనసేన నియోజక వర్గ ఇన్చార్జి తోట రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే మార్చి ఒకటి నుండి మహిళలకు ఉచితంగా మేకప్ క్లాసెస్ అందిస్తాను అన్నారు సంప్రదించ వలసిన నెంబర్ 8309261893.


# పేదోడికి భారమవుతున్న ప్రవేట్ వైద్యం

**- సిజరిన్ల పేరులతో తల్లులకు కోతలే..!**
**- కనిపించని సాదరణ కాన్పులు**
**- ఆరోగ్యశ్రీ అనుమతులు ఉన్నా..**
**-తప్పని సరిగా.. బిల్లులు చెల్లించాల్సిందే**
**-ప్రజల ప్రాణాలతో చలగాటం**
**-కార్పోరేట్ తరహాలో ఉపందుకున్న వైద్యం**



నంద్యాల జిల్లా,ఫిబ్రవరి 10 (ప్రజాక్షేత్రం): నంద్యాల జిల్లా,ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్ లో దందా అంతా ఇంతా కాదు. నవమాసాలు బిడ్డను కడుపులో పెట్టుకోని పురిటి నొప్పులతో జన్మనిచ్చేందుకు మూడు నెలల నుంచి వైద్యాధికారుల దగ్గరకు వెళ్లి,పరీక్షలు నిర్వహించి,వైద్యాధికారులు సూచించిన సలహాలు పాటించి బిడ్డ,తల్లిని సురక్షితంగా కాపాడుతామని చెబుతూ చివరకు జన్మనిచ్చే సమయంలో కాసుల కోసం కక్కుర్తి పడుతూ తల్లి కడుపు కోతలే అధికమవుతున్నాయని చెప్పవచ్చు. వైద్యం మాదే.. మెడిసిన్ మాదే అంటూ ఆత్మకూరు పట్టణంలో కార్పోరేట్ తరహాలో వస్తున్న వైద్య వ్యాపారం దందాను అరికట్టడంలో అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు. విచ్చలవిడిగా ప్రజల నుంచి దోపిడి చేస్తూ మెడిసిన్ మాఫియాలో జరుగుతున్న అధిక ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం వివల మైందని..వివిధ పరీక్షల పేరులతో వేలకు వేల రూపాయాలు పేద ప్రజల నుంచి వసూలు చేస్తూ పేరుకే కార్పోరేట్ వైద్యశాలు అని గొప్పగా చెబుకుంటున్న వైద్యులకు మరో మాఫియా కొనసాగించే విదంగా ప్రవేట్ వైద్యశాలల వ్యాపారం కొనసాగుతుందని మరో విశేషం. ప్రతి చోట వైద్య వ్యాపారంతో దోపిడి చేస్తున్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రిలలో అంతు చిక్కడం లేదు. అయితే ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే గత ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన ప్రవేట్ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ ఉన్న ఫీజులు చెల్లించుకోక తప్పడం లేదంటూ బాధితులు వాపోతు న్నారు. వివిధ రోగాలకు శస్త్రచికిత్సలు అందించి ఆరోగ్యశ్రీ పేరులతో వేలకు వేల రూపాయాల బిల్లులు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారనే విషయం బయటకు పొక్కడం లేదు. మెడిషిన్ మాఫియా మాదే...వ్యాపారం మాదే అనే చందంగా ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న వైద్య మాఫియాపై అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదని చెప్పవచ్చు. ఎంత మంది గర్భవతి మహిళలు వైద్యశాల కి వస్తే తొమ్మిది నెలల పాటు చికిత్స అందించి సాధారణ కాన్పు చేయాల్సిన వైద్యులు సాదారణ కాన్పులో సీజరిన్ల పేరుతో దొపిడిని కొనసాగిస్తున్నారు. పేద ప్రజల నుంచి వేలకువేల రూపాయాలు వసూలు చేస్తూ....ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న వైద్యవ్యాపారంను ఉన్నత అధికారులు అడ్డుకుంటారా అనే విషయాన్ని వేచిచూద్దాం.

# ఫిబ్రవరి 12 వరకు వారణాసిలోకి వాహనాల ప్రవేశం నిషేధం




(ప్రజాక్షేత్రం): వారణాసి :
వారణాసిలో భారీ ట్రాఫిక్ జామ్ దృష్ట్యా ఫిబ్రవరి 12వరకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను పరిపాలన నిషేధించింది. %ఖూ%-65కాకుండా వేరే ఏ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదు. వ్యాపారుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమైన ట్రక్కులు, వాహనాలను అర్ధరాత్రి 12గంటల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు విశ్వేశ్వర్ంజ్మండి, పహాడియా మండిలకు వెళ్లడానికి అనుమతిస్తున్నారు.



# బీపీ సడన్‌గా డౌన్ అయిపోతే ఇలా చేయండి...

మారుతున్న జీవనశైలి మరియు పెరుగుతున్న ఒత్తిడి, బాధ్యతలు, ఆహారపు అలవాట్ల కారణంగా నేడు ప్రతి 5 మందిలో 3 మందికి ఏదో ఒక రకమైన ఆరోగ్య సంబంధిత సమస్య ఉంది. అధిక లేదా తక్కువ రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్, మైగ్రేన్ వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి. ఈ ఆరోగ్య సంబంధిత సమస్యలు పైకి సామాన్యంగా అనిపించినప్పటికీ కాలక్రమేణా అవి అనేక ఇతర సమస్యలకు దారితీయవచ్చు. వీటిలో ఒకటి తక్కువ రక్తపోటు. రక్తపోటు అధికంగా ఉన్నా లేదా తక్కువగా ఉన్నా ఇబ్బందులు తప్పవు. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల హై బీపీ వస్తుందని మనందరికీ తెలుసు. కానీ లో బీపీ ఎందుకు వస్తుందో తెలుసా.. ఒకవేళ మీ రక్తపోటు తక్కువగా ఉంటే సాధారణ స్థితికి రావడానికి ఈ చిట్కాలను అనుసరించండి.

**1. ఉప్పు వాడకం :**

ఉప్పులో అధిక మొత్తంలో సోడియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి చాలా మంచిది. కానీ అధిక రక్తపోటుకు హానికరం. రక్తపోటు తక్కువగా ఉంటే ఉప్పు, చక్కెర కలిపిన ద్రావణం తాగితే వెంటనే ఫలితం కనిపిస్తుంది. తక్కువ రక్తపోటు ఉన్నవారికి మాత్రమే ఈ చిట్కా అన్నది మర్చిపోకండి.

**2. పాలు, బాదం :**

బాదంపప్పును పాలతో కలిపి తీసుకోవడం వల్ల లో బీపీ వెంటనే సాధారణ స్థితికి వస్తుంది. తక్కువ రక్తపోటు ఉన్న వ్యక్తి ఈ రెండింటినీ కలిపి వాడాలి.

**3. తులసి :**

తులసిలో సహజ క్రిమినాశక లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి తో పాటు అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయి. మీకు తక్కువ రక్తపోటు ఉంటే ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 4-5 ఆకులు తినండి.

**4. ఎండుద్రాక్ష :**

ఒక గుప్పెడు ఎండుద్రాక్షలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో నమిలి తినండి. అప్పుడు తక్కువ రక్తపోటును సాధారణ స్థితికి వస్తుంది.

**5. కాఫీ :**

కాఫీ రక్తపోటును పెంచడానికి పనిచేస్తుంది. అందుకే లో బీపీ ఉన్నవారు ఒక కప్పు కాఫీ తాగితే చాలా ప్రయోజనాలు కలుగుతాయి.

# పదే పదే తలనొప్పి వస్తుందా ఈ లక్షణాలు కనిపిస్తే మైగ్రేన్..?



తలనొప్పి అందరిలోనూ కనిపించే ఒక సాధారణ సమస్య. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. చాలామటుకు ఈ నొప్పిని ఇంటి చిట్కాలు లేదా మందుల సాయంతో సులభంగా నయం చేసుకోవచ్చు. కానీ, అన్ని తలనొప్పులను ఒకేలా ఉండవు. అప్పటికి తాత్కాలికంగా ఉపశమనం దక్కినా పదే పదే తలనొప్పి వేధిస్తుంటే ఈ లక్షణాలున్నాయో చూసుకోండి. అది మైగ్రేన్ అయ్యే ఛాన్స్ లేకపోలేదు. ఇంకా తలనొప్పి, మైగ్రేన్‌కు మధ్య గల తేడా ఏమిటి? ఈ సమస్యను నివారించేందుకు ఏం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.

**తలనొప్పి లక్షణాలు, కారణాలు:**

తలనొప్పులు వివిధ రకాలుగా ఉంటాయి. టెన్షన్ వల్ల తలనొప్పి రావడం అత్యంత సాధారణం. పెద్దలలో దాదాపు 1-3% మందికి దీర్ఘకాలిక ఉద్రిక్తత వల్ల తలనొప్పి వేధిస్తుంటుంది. దీనికి ఇంకా అనేక కారణాలు ఉన్నాయి. మద్యం సేవించడం, నిద్రపోయే సమయాలలో జరిగే మార్పులు లేదా సరిగా నిద్ర లేకపోవడం, శరీర భంగిమ సరిగా లేకపోవడం, వ్యాయామం, యోగా వంటి శారీరక శ్రమ చేయకపోవడం లేదా సమయానికి భోజనం చేయకపోవడం వల్ల మీకు తలనొప్పి రావచ్చు.

**మైగ్రేన్ అంటే ఏమిటి ?**

ఆరోగ్య నిపుణులు మైగ్రేన్ కూడా ఒక రకమైన మానసిక రుగ్మత అని అంటారు. మీరు మానసికంగా ఏదైనా సమస్యతో బాధపడుతుంటే మాటి మాటికీ తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. తలనొప్పితో పాటు కళ్ళలో నొప్పి, అలసట, వాంతులు, వికారంగా అనిపిస్తుంటే ఇది మైగ్రేన్ వచ్చిందనేందుకు సంకేతం కావచ్చు. మైగ్రేన్ సమస్య మిమ్మల్ని చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది. దీనిని 'సైకోసోమాటిక్ డిజార్డర్' అని కూడా అంటారు. కాబట్టి, మీరు వెంటనే తగినంత శ్రద్ధ వహించి చికిత్స పొందడం అవసరం. మైగ్రేన్‌తో బాధపడేవారు ఇతరుల కంటే ఒత్తిడి, నిరాశకు గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు మైగ్రేన్ నిరాశ లేదా ఆందోళన కారణంగా కూడా సంభవించవచ్చు.

**మైగ్రేన్, సాధారణ తలనొప్పికి మధ్య తేడా?**

సాధారణ తలనొప్పి తలలో తేలికపాటి లేదా పరిమితమైన ఒత్తిడినే కలిగిస్తుంది. తలనొప్పికి నొప్పి తప్ప వేరే లక్షణాలు ఉండవు. అధిక ఒత్తిడి, అలసట, ఎక్కువసేపు స్క్రీన్ చూడటం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. అయితే మైగ్రేన్ నొప్పి తలలో ఒక వైపున తీవ్రంగా ఉంటుంది. కొంతమందికి తలకు రెండు వైపులా కూడా నొప్పి ఉండవచ్చు. వికారం, వాంతులు, కాంతి, దృష్టి సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువ శబ్దాన్ని తట్టుకోలేరు. అయితే టెన్షన్, హార్మోన్ల మార్పులు, వాతావరణం, ఆహారం, నిద్ర లేకపోవడం, ప్రకాశవంతమైన వెలుతురు వంటి కొన్ని పరిస్థితులు మైగ్రేన్‌ను ప్రేరేపిస్తాయి. అదేవిధంగా సాధారణ తలనొప్పి కొన్ని నిమిషాల నుండి కొన్ని గంటల వరకే ఉంటుంది. మైగ్రేన్ మాత్రం 4 నుంచి 72 గంటల వరకు ఉంటుంది.

**మైగ్రేన్, తలనొప్పిని నివారణకు మార్గాలు:**

- మైగ్రేన్,తలనొప్పిని నివారించడానికి మీ క్రమబద్ధమైన జీవనశైలిని అనుకరించండి.
- మెగ్నీషియం, విటమిన్ బి12 అధికంగా ఉండే ఆహారాలు (గింజలు, ఆకుకూరలు, గుడ్లు వంటివి) మైగ్రేన్ నివారించడంలో సహాయపడతాయి.
- అధిక కెఫీన్, ఆల్కహాల్, ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించండి. ఎందుకంటే ఇవి మైగ్రేన్‌లను ప్రేరేపిస్తాయి.
- రోజూ 7-9 గంటలు బాగా నిద్రపోండి. నిద్రపోవడానికి, మేల్కొనడానికి ఒక నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకోండి.
- యోగా, ధ్యానం, తేలికపాటి వ్యాయామం (నడక, సైక్లింగ్ వంటివి) ఒత్తిడిని తగ్గిస్తాయి. తద్వారా మైగ్రేన్ ట్రిగ్గర్ కాకుండా నివారించవచ్చు.
- మైగ్రేన్ తరచుగా వస్తుంటే లేదా చాలా తీవ్రంగా ఉంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# 'దీర్ఘకాలిక మలబద్ధకం' తీవ్రమైన వ్యాధిగా మారవచ్చు



మలబద్ధకం తరచూ చాలామందిని ఇబ్బందిపెట్టే సమస్యల్లో ఒకటి. జీర్ణక్రియలో మార్పులు, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు పాటించకపోవడం వంటి కారణాల వల్ల ఏదొక సందర్భంలో ప్రతి ఒక్కరికీ అనుభవమే. సర్వసాధారణంగా కనిపించే సమస్యే కదా అని దీనిని అస్సలు తేలికగా తీసుకోకూడదు. ఎందుకంటే దీర్ఘకాలిక మలబద్ధకం కొన్నిసార్లు క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఇతర తీవ్ర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి, ఈ సమస్య గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఈ కింది పద్ధతులు పాటించడం ద్వారా అనేక మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

**హైడ్రేటెడ్ గా ఉండండి..**

జీర్ణక్రియను మెరుగుపరచడానికి హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం ఎక్కువ నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం ఎనిమిది గ్లాసుల నీరైనా తాగాలి. తద్వారా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఎప్పటికప్పుడు శుభ్రం అయి శరీరం తేలికగా మారడంతో పాటు మీరు ఆరోగ్యంగా ఉంటారు.

**ప్రాసెస్ చేసిన ఆహారాలు వద్దు..**

ప్రాసెస్ చేసిన ఆహారాలు అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఈ ఆహారాలలో అధిక మొత్తంలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెర, తక్కువ ఫైబర్ ఉంటాయి. ఈ పదార్థాలు జీర్ణక్రియ నెమ్మదింపజేసి మలబద్ధకానికి కారణమవుతాయి. అందుకే ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించండి.

**ఆహారంలో ఎక్కువ ఫైబర్ చేర్చుకోండి..**

జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఫైబర్ చాలా ముఖ్యం, కాబట్టి మలబద్ధకాన్ని నివారించడానికి మీ ఆహారంలో అధిక మొత్తంలో ఫైబర్ చేర్చుకోండి. ఓట్స్, ఆపిల్, బీన్స్, తృణధాన్యాలు, కూరగాయలలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది.

**సమతుల్య ఆహారం తీసుకోండి..**

సమతుల్య ఆహారం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తినడం కూడా చాలా ముఖ్యం. సమయానికి తినడం సమతుల్య ఆహారం తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వేళకు తినకపోయినా లేదా ఎక్కువ మొత్తంలో ఒకేసారి తిన్నా జీర్ణవ్యవస్థకు అంతరాయం కలిగి అజీర్ణం లేదా మలబద్ధకం వంటి సమస్యలకు దారితీస్తుంది.


**ప్రోబయోటిక్స్..**

ప్రోబయోటిక్స్ అనేవి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే మంచి బ్యాక్టీరియా. ఇది పెరుగు, కేఫీర్, పులియబెట్టిన కూరగాయలలో కనిపిస్తుంది. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి జీర్ణక్రియ సామర్థ్యాన్ని పెంచుతాయి. మలబద్ధకం లక్షణాలను తగ్గిస్తాయి.

**ఆహారాన్ని బాగా నమిలి తినండి..**

క్రమం తప్పకుండా మంచి ఫుడ్ తినడం ఒక్కటే మలబద్ధకాన్ని తగ్గించదు. తినేటప్పుడు ఆహారాన్ని పూర్తిగా నమలడం కూడా చాలా ముఖ్యం. మీరు మీ ఆహారాన్ని ఎంత బాగా నమిలితే అంత సజావుగా జీర్ణక్రియ జరుగుతుంది. ఎందుకంటే బాగా నమిలి తిన్నప్పుడు ఎక్కువ లాలాజలం ఉత్పత్తి అవుతాయి. ఇందులో జీర్ణక్రియకు సహాయపడే ఎంజైములు ఉంటాయి.

# శరీరంలో హార్మోన్‌ల సమతౌల్యాన్ని కాపాడుకునేందుకు పాటించాల్సిన పద్ధతులు!




ఇంటర్నెట్ డెస్క్: మానసిక, శారీరక, భావోద్వేగ పరమైన ఆరోగ్యం కాపాడుకోవాలంటే శరీరంలో హార్మోన్ల మధ్య సమతౌల్యం కీలకం. ఆకలి, బరువు, మానసిక స్థితి, చర్మ, కేశాల ఆరోగ్యం వంటి వాటిని హార్మోన్లు ప్రభావితం చేస్తాయి. ఇక వయసు, ఆహారపు అలవాట్లు, కసరత్తులు చేసే అలవాటు వంటివన్నీ హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తాయి. ఇక శరీరంలో హార్మోన్ల మధ్య సమతౌల్యం దెబ్బతింటే డయాబెటిస్, సంతానలేమి, మానసిక సమస్యలు వంటి అనేక ఇబ్బందులు మొదలవుతాయి. మరి ఈ సమతౌల్యాన్ని కాపాడుకునేందుకు ఏం చేయాలో తెలుసుకుందాం.

- బరువు పెరిగితే హార్మోన్ల మధ్య సమతౌల్యం లోపిస్తుంది. కాబట్టి, ఆరోగ్యకరమైన, పోషకాహారం తింటూ క్రమం తప్పకుండా కసరత్తులు చేస్తే కలకాలం ఆరోగ్యంగా ఉండొచ్చు
- ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు కూడా హార్మోన్ల మధ్య సమతౌల్యాన్ని పునరుద్ధరిస్తాయి
- నిద్రలేమి హార్మోన్ల ఉత్పత్తిపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి రోజుకు కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్రపోతే సగం సమస్యలు దూరమవుతాయి.
- పోకాహారం కూడా హార్మోన్ సమతౌల్యానికి కీలకం. ముఖ్యం మాంసకృత్తులు సమృద్ధిగా ఉన్న ఫుడ్ తినాలి.
- ఇక పేగుల్లోని హితకర బ్యాక్టీరియా మన ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి, జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడం అవసరం
- క్రమం తప్పకుండా కసరత్తులు చేస్తే హార్మోన్లపై నియంత్రణ పెరిగి మూడ్ మెరుగవుతుంది. ఎయిరోబిక్ ఎక్సర్‌సైజులు, స్ట్రెంగ్త్ ట్రెయినింగ్, ఫ్లెక్సిబిలిటీ వర్క్అవుట్స్ మంచి ఫలితాన్ని ఇస్తాయి.
- చక్కెరలు అధికంగా ఉన్న ఆహారాలకు దూరంగా ఉండటం అన్ని రకాలుగా శ్రేయస్కరం
- ఇక ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉన్న ఫుడ్స్ కూడా తగినంత హార్మోన్‌ల ఉత్పత్తికి, సమతౌల్యానికి కీలకం. ఈ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తే ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# నెలల్లోనే 32 కిలోలు తగ్గిన మహిళ

నేటి తరాన్ని వేధించే అతి పెద్ద సమస్యల్లో ఒకటి ఊబకాయం. ఆహారపు అలవాట్లపై సరైన శ్రద్ధ లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణకు తగినంత సమయం కేటాయించపోవడం, వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ రోజుల్లో ప్రజలు వేగంగా ఊబకాయులుగా మారిపోతున్నారు. ఒకసారి ఈ అధిక బరువు పెరిగారంటే అది కరిగించుకోవటం అంత తేలిక కాదు. కానీ కొంతమంది ఇది ఛాలెంజింగ్‌గా తీసుకుంటారు. అవిశ్రాంతంగా కృషి చేసి అనుకున్న సమయానికి బరువు తగ్గి చూపిస్తారు. ఇలాంటి కోవకే చెందిన ఓ మహిళ అద్భుతమైన ఫీట్ చేసిందనే చెప్పాలి. 97 కిలోల బరువున్న ఆమె జస్ట్ 9 నెలల్లోనే 32 కిలోల బరువు తగ్గించుకుని ఫిట్‌గా, నాజూగ్గా తయారైంది. తన వెయిట్ లాస్ జర్నీపై ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి వారెవ్వా అనిపిస్తోంది. ఆ రహస్యమేంటో మీకూ తెలుసుకోవాలనుంటే ఈ స్టోరీ చదివేయండి..

97 కిలోల బరువుతో సొంత పనులే చేసుకోలేక ఇబ్బందిపడేది అమీ మేయర్. లావుగా ఉన్న పాపానికి ఎన్నో అవమానాలూ భరించింది. నలుగురిలో అడుగుపెట్టాలంటే భయపడేది. అలాంటి స్థితి ఇంకెప్పటికీ రాకూడదని ఒక రోజు నిర్ణయించుకున్న తర్వాత తన వెయిట్ లాస్ జర్నీ స్టార్ట్ చేసింది. పక్కా డైట్ ప్లాన్ రూపొందించుకుని కేవలం 9 నెలల్లోనే 32 కిలోల బరువు కరిగించుకుంది. చాలా వేగంగా 66 కిలోలకు వెయిట్ మారి చూపించి అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ 3 పదార్థాలే తన బరువు తొలగించడంలో కీ రోల్ ప్లే చేశాయని చెబుతోంది. అందుకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.

**గ్రీక్ యోగర్ట్:** ఇందులో ప్రొటీన్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. చాలాసేపటికి గానీ ఆకలి వేయదు. ఇందులోని ప్రోబయోటిక్స్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భోజనంలో గ్రీక్ యోగర్ట్ భాగం చేసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి వస్తాయి

**చియా విత్తనాలు:** చియా సీడ్స్ మెక్సికోకు చెందినవి. ఇవి చూసేందుకు సబ్జా లేదా తులసి గింజలనే పోలి ఉంటాయి. ఇందులోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియ నెమ్మదిగా జరిగేలా చేస్తాయి. రక్తంలోకి గ్లూకోజ్ విడుదలయ్యే వేగాన్ని తగ్గిస్తాయి. ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించి చిరుతిండి తినాలనే కోరికను అదుపు చేస్తుంది. అదే సమయంలో స్థిరమైన శక్తి కూడా ఇచ్చి బరువు తగ్గించుకునేందుకు తోడ్పడుతుంది.

అవకాడో: అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ముఖ్యంగా మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇందులోని ఫైబర్ పై రెండు పదార్థాల మాదిరిగానే జీర్ణక్రియ నెమ్మదించేందుకు, రక్తంలో చక్కెర స్థాయి తగ్గించేందుకు సాయపడుతుంది. తద్వారా సులువుగా బరువు తగ్గగలుగుతారు.

# భారత్ ముడి చమురు దిగుమతి




భారతదేశం పెరిగిన ముడి చమురు డిమాండ్‌ను తీర్చడానికి అన్ని వనరుల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం మంత్రి హర్‌దీప్ పూరి సోమవారం ప్రకటించారు. ఇండియా ఎనర్జీ వీక్ 2025కి ఒక రోజు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో పెట్రోలియం మంత్రి భారతదేశం ముడి చమురు దిగుమతులను 27 దేశాల నుంచి 40 దేశాలకు విస్తరించిందని తెలిపారు. అలాగే అర్జెంటీనా ఈ లిస్టులో కొత్త సరఫరాదారు దేశంగా చేరిందన్నారు.

**ప్రధానంగా ఈ దేశాల నుంచి..**

డిమాండ్‌కు సంబంధించి ముడి చమురు సరఫరా దేశాల నుంచి దిగుమతుల ధరల ఆధారంగా లేదా కొన్నిసార్లు భౌగోళిక సమీపానికి అనుగుణంగా మారవచ్చన్నారు. భారత్‌కు ప్రధాన సరఫరాదారులుగా అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో దేశంలో ఉన్న అన్ని వనరుల నుంచి ముడి చమురు దిగుమతులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

**80 శాతానికి పైగా దిగుమతులు..**

భారతదేశం ఇప్పటివరకు ముడి చమురు అవసరాలను 80 శాతానికి పైగా దిగుమతులపై ఆధారపడి తీర్చుకుంటుంది. ఈ క్రమంలో దేశీయంగా ముడి చమురు ఉత్పత్తిని పెంచడానికి, దిగుమతులను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. భారతదేశం శుద్ధి చేసిన ముడి చమురు డిమాండ్‌ను తగ్గించడానికి అలాగే పునరుత్పాదక, ప్రత్యామ్నాయ ఇంధనాలు ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తోంది. ఇలా చేయడం ద్వారా సహజ వాయువు వాడకం పెరగనుంది.

**ప్రత్యామ్నాయ ఇంధనాలు**

దీంతోపాటు ఇథనాల్, కంప్రెస్డ్ బయోగ్యాస్ (%జదీ+%), బయోడీజిల్ వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుతున్నారు. ప్రభుత్వం దేశవ్యాప్తంగా సహజ వాయువును ఇంధనంగా ఉపయోగించడం కోసం ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో సహజ వాయువు వాడకం పెరగడం ద్వారా భారతదేశం శుద్ధి చేసిన ముడి చమురు డిమాండ్‌ను తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

**ముడి చమురు డిమాండ్**

గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ ప్రకారం 2026 నాటికి భారతదేశం శుద్ధి చేసిన ముడి చమురు డిమాండ్ రోజుకు 5.7 మిలియన్ బ్యారెల్స్ కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా శిలాజ ఇంధనాల వినియోగం క్రమంగా తగ్గిపోతున్నప్పటికీ, ఇది కీలకంగా మారింది. దేశంలో పెరుగుతున్న శుద్ధి చేసిన ముడి చమురు డిమాండ్, అనేక ఇతర ఆర్థిక వ్యవస్థలకు తోడ్పడుతోంది. ఇది దేశానికి అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో మరింత ఆధారపడటం, కొత్త సరఫరాదారులతో సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదం చేయనుంది.

# ఆల్ టైం గరిష్టానికి బంగారం ధరలు

దేశంలో సోమవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా రూ. 2,430 పెరిగి రూ. 88,500కు చేరుకుంది. దీంతో ఇది ఆల్ టైం రికార్డు స్థాయి ధరగా నిలిచింది. బంగారం ధరల పెరుగుదలకి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన ట్రెండ్, భారత రూపాయి విలువ తగ్గిపోవడం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలని నిపుణులు చెబుతున్నారు.



**ప్రధాన కారణం...**

అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ తాజాగా తీసుకున్న నిర్ణయం గోల్డ్ రేట్లపై ప్రభావం చూపించింది. ఈ క్రమంలో అమెరికా దేశంలోకి వచ్చే దిగుమతులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు పైపైకి చేరుకున్నాయి. తద్వారా మార్కెట్లో ధరలు అనూహ్యంగా పెరిగిపోయాయి. అమెరికా నిర్ణయం తరువాత బంగారం స్పాట్ ధర %వి%2,900 (రికార్డ్ స్థాయి)కి చేరుకుంది. ఇది బంగారం కొనుగోలు ధరలు మరింత పెరిగేందుకు కారణమైంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా బంగారం సహా ఇతర విలువైన లోహాల ధరల పెరుగుదలకు కూడా దారితీసింది.


**మరోవైపు వెండి రేట్లు..**

ఈ పరిణామాలు భారత మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత వారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 10 గ్రాములకు రూ. 86,070 వద్ద ముగిసింది. కానీ తాజా ధరలు రూ. 2,430 పెరిగి 10 గ్రాములకు రూ. 88,500 చేరుకున్నాయి. ఇది దేశవ్యాప్తంగా బంగారం ధరల చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. అలాగే స్థానిక మార్కెట్లలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా భారీగా పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల ధర రూ. 88,100 చేరింది. ఇది సరికొత్త రికార్డుగా నమోదైంది. ఇదే సమయంలో సిల్వర్ ధర కూడా పెరిగింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన వెండి ధర కిలోకు రూ.1,000 పెరిగి రూ.97,500కు చేరుకుంది.

**ఇతర కారణాలు..**

ఇదే సమయంలో భారత రూపాయి విలువ కూడా అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనపడింది. రూపాయి బలహీనత, ఆర్థిక అస్థిరతలు, ఇతర అంశాలు కూడా బంగారం ధరల పెరుగుదలకి దారితీశాయి. మరోవైపు ఆభరణాల విక్రేతలు, రిటైలర్లు భారీగా బంగారం కొనుగోళ్లు చేయడం కూడా ధరలను మరింత పెంచిందని చెబుతున్నారు. ముఖ్యంగా రిటైల్ విక్రేతలు చెలామణి అయ్యే స్టాక్‌లను పుష్కలంగా కొనుగోలు చేస్తున్నారు. ఇది ధరల పెరుగుదలకు కారణమైంది. ఈ క్రమంలో ప్రస్తుత స్థితిగతులను పరిశీలిస్తే భవిష్యత్తులో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ప్రపంచంలో నెం.1 ఎయిర్‌లైన్స్‌గా కొరియన్ ఎయిర్



సాధారణంగా ఎక్కువ దూరాలు విమానంలో ప్రయాణం చేయాలంటే చాలా మంది ఇబ్బంది పడతారు. అన్ని గంటలు ఒకే చోట కదలకుండా కూర్చోవడం కష్టం అనేది అనుభవజ్ఞులు చెప్పే మాట. దీనికి తోడు సేవా లోపాలు కూడా విమాన ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతుంటాయి. ఫలితంగా నిత్యం నెట్టింట విమాన ప్రయాణికులు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. అయితే, ప్రయాణికుల సౌకర్యానికే పెద్ద పీట వేసిన ఓ ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం ప్రపంచంలో నెం.1గా నిలిచింది సాధారణంగా సౌకర్యవంతమైన విమాన ప్రయాణమంటే అనేక మందికి ఖతర్ ఎయిర్ వేస్ గుర్తొస్తుంది. అయితే, ఈసారి ఖతర్ ఎయిర్‌వేస్‌ను తలదన్ని కోరియన్ ఎయిర్ అనే ఎయిర్‌లైన్స్ నెం.1గా నిలిచింది. లాభాల కంటే ప్రయాణికుల సౌకర్యానికి తొలి ప్రాధాన్యం ఇచ్చిన కోరియన్ ఎయిర్‌ను ఈసారి తాము నెం.1గా ఎంపిక చేసినట్టు ఎయిర్‌లైన్ రేటింగ్స్.కామ్ సంస్థ అధికారి తెలిపారు.

"చాలా ఎయిర్‌లైన్స్ సంస్థలు తమ బోయింగ్ విమానాల్లోని ఒక వరుసలో పది సీట్లు ఉండేలా మార్పులు చేశాయి. ఇక ఎకనామీ సీట్ల మధ్య ఎడాన్ని 32 అంగుళాల నుంచి 31 అంగుళాలకు కుదించాయి. అయితే, కొరియన్ ఎయిర్ మాత్రం ఇవేమీ చేయలేదు. ప్రయాణికుల సౌకర్యానికే తొలి ప్రాధాన్యం ఇచ్చింది. అందుకే దీన్ని మేము నెం.1గా ఎంపిక చేశాము" అని సంస్థ సీఈఓ పేర్కొన్నారు.

**ఎయిర్‌లైన్స్ రేటింగ్ ప్రకారం టాప్ 10 ఎయిర్‌లైన్స్ సంస్థలు**

- కొరియన్ ఎయిర్
- ఖతర్‌జి
- ఎయిర్ న్యూజిలాండ్
- కాథే పెసిఫిక్
- సింగపూర్ ఎయిర్‌లైన్స్
- ఎమిరేట్స్
- జపాన్ ఎయిర్‌లైన్స్
- కాంటాస్
- ఎథిహాద్
- టర్కిష్ ఎయిర్‌లైన్స్
- సౌత్‌వెస్ట్‌జి
- స్కై ఎయిర్‌లైన్
- ఫైనాస్‌జి
- టీయూఐ
- నార్వేజియన్‌జి
- ఇండి గో
- ఎయిర్ అరేబియా
- పొలారిస్‌జి
- జెట్ 2
- విజ్‌జి
- వ్యూయెలింగ్

# భారత్‌లో ప్రపంచంలోనే అతి పొడవైన, అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు

ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తివంతమైన హైడ్రోజన్ రైలును ప్రారంభించేందుకు భారత రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. త్వరలో ట్రయల్ ఆపరేషన్‌లో ఉంచనున్నారు. కేంద్ర రైల్వే మంత్రి డా. అశ్విని వైష్ణవ్ వారాంతంలో రాజ్యసభకు లిఖితపూర్వకంగా దీని గురించి సమాచారాన్ని పంచుకున్నారు. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ఈ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కి.మీ మార్గంలో పరీక్షించనున్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ తర్వాత హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసిన ఏకైక దేశం భారతదేశం. అయితే, పైన పేర్కొన్న దేశాలలోని హైడ్రోజన్ రైళ్లు 500 నుండి 600 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. భారతదేశ హైడ్రోజన్ రైలు సామర్థ్యం 1,200 . ఇది ప్రపంచంలోనే అతి పొడవైన హైడ్రోజన్ రైలు అని చెబుతారు.

**హైడ్రోజన్ రైళ్లు ఎలా పని చేస్తాయి?**

హైడ్రోజన్ రైళ్లలో ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఇక్కడ, హైడ్రోజన్, ఆక్సిజన్ రెండూ కలిసినప్పుడు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తు మోటారుకు శక్తినిచ్చి రైలును కదిలిస్తుంది. ఈ ప్రక్రియలో కాలుష్యం బయటకు రాదు. నీరు ఒక ఉప ఉత్పత్తి. డీజిల్‌తో నడిచే రైలుతో పోలిస్తే దీని శబ్ద కాలుష్యం కూడా తక్కువ. అందువలన హైడ్రోజన్ రైలు దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంధనం నింపడానికి ఎక్కువ సమయం పట్టదు. 20 నిమిషాల్లో ఇంధనం నింపుకుంటే 18 గంటలు ప్రయాణిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.78 వేల కోట్ల అన్ క్లెయిమ్డ్ మనీ

దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేడు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లైమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లైమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.

అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఆది క్లైమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం




తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లెయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.

**ఆ డబ్బును ఎలా క్లెయిమ్ చేయాలి**

సింపుల్‌గా కింద ఉన్న ఆర్‌బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. %https://udgam.rbi.org.in/unclaimed-deposits/#/login%. ఈ వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు ములుగుతుందేమో కూడా చూసుకోవచ్చు.

అయితే అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన ఆన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది. ఇలా వెబ్‌సైట్‌ట్లో ఎక్కడైనా మీకు సంబంధించి, లేదా మీ కుటుంబ సభ్యులు సంబంధించి ఏదైనా ఆన్ క్లెయిమ్డ్ అమౌంట్ కనిపిస్తే అక్కడే కనిపించే ఆప్షన్ ద్వారా ఆ బ్యాంకును సంప్రదించి మీ డబ్బును పొందొచ్చు. ఇప్పుడే పరీక్షించుకోండి.. మీ డబ్బు ఏమైనా ఈ 78 వేల కోట్లలో ఉందేమో..!

మంగళవారం 11 ఫిబ్రవరి 2025
ప్రజాక్షేత్రం




# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. "శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.



## ఓటీటీలో కిచ్చా సుదీప్ లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్


రక్త చరిత్ర-1,2 సినిమాలతో మొదటిసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడు కిచ్చా సుదీప్. ఆ తర్వాత రాజమౌళి ఈగ సినిమాతో టాలీవుడ్ లోనూ ఫేమస్ అయిపోయాడు. ప్రభాస్ బాహుబలి, చిరంజీవి సైరా నరసింహారెడ్డి సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించి తెలుగు ఆడియెన్స్ కు చేరువైపోయాడీ స్టార్ హీరో. అందుకే తన కన్నడ సినిమాలను కూడా డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు సుదీప్. అలా రిలీజ్ చేసిన విక్రాంత్ రోణ తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇదే క్రమంలో కిచ్చా సుదీప్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్. విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య, ఉగ్రం మంజు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గత ఏడాది డిసెంబరు 27న కన్నడతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మ్యాక్స్ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. సుదీప్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మ్యాక్స్ ఆడియెన్స్ ను బాగా మెప్పించింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. థియేటర్లలో ఆడియెన్స్ ను మెప్పించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మ్యాక్స్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. తాజాగా సుదీప్ సినిమా ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మ్యాక్స సినిమా స్ట్రీమింగ్ రానుంది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జీ5 బదులిస్తూ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మ్యాక్స్ మూవీ స్ట్రీమింగ్ కానుందని తెలుస్తోంది.



# ఎన్టీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్త్రీ 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఐటమ్ సాంగ్‌కు గ్రీన్ ఇచ్చేసిందట. చిత్రపరిశ్రమలో భారీ క్రేజ్ ఉన్న ఆమెకు ఐటమ్ సాంగ్స్‌లో నటించమని ఇప్పటికే భారీ ఆఫర్స్ వచ్చాయి. కానీ, ఆమె సున్నితంగానే వాటికి నో చెప్పింది. అయితే.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ బాలీవుడ్ మూవీ వార్2లో ఆమె స్టెప్పులు వేయనుందని తెలుస్తోంది. 'సాహెూ'తో తెలుగు వారికి పరిచయమైన శ్రద్ధా కపూర్‌కు టాలీవుడ్‌లో కూడా భారీగానే అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె మంచి డ్యాన్సర్ కూడా.. అయితే, 'పుష్ప2'లో ప్రత్యేక పాట కోసం చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆమె నో చెప్పారని కూడ వార్తలు వచ్చాయి. ఫైనల్‌గా ఆ ఛాన్స్ శ్రీలీల దక్కించుకుంది. ఇప్పుడు వార్2 సినిమాలో శ్రద్ధా కపూర్ ఒక ఐటమ్ సాంగ్‌లో కనిపించనుందని గట్టిగానే వినిపిస్తుంది. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్‌గా జరుగుతోంది.

అల్లు అర్జున్ పుష్ప2 చిత్రానికి నో చెప్పిన శ్రద్ధా కపూర్.. ఎన్టీఆర్, హృతిక్‌తో కలిసి స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సినీప్రియుల్ని ఉర్రూతలూగించేలా ఆ సాంగ్ ఉంటుందని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉందని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## రెండు రోజులకు 'తండేల్' కలెక్షన్స్..
# బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే

బాక్సాఫీస్ వద్ద తండేల్ రెండో రోజు కూడా భారీ కలెక్షన్స్ సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం ఉండనుందని బాక్సాఫీస్ లెక్కలు చెబుతున్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌కు దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తోడైతే ఎలా ఉంటుందో తండేల్ విజయం చూపుతుంది. నాగచైతన్య, సాయి పల్లవి జోడిపై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు రూ. 21.27 కోట్లు రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం వీకెండ్ కావడంతో బాక్సాఫీస్ వద్ద తండేల్ దెబ్బ బలంగానే పడింది. రెండురోజులకు గాను రూ. 41.20 కోట్లు రాబట్టింది. ఇంకా ఆదివారం సెలవు రోజు ఉంది కాబట్టి సులువుగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు, అల్లు అరవింద్ ఈ మూవీని నిర్మించారు. సినిమా విడుదలకు ముందే తండేల్ పాటలు, డైలాగులతో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. సినిమా బాగుందని పాజిటివ్ టాక్ రావడంతో టికెట్ల బుకింగ్‌లో వేగం పెరిగింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330